ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 20-02-2026 పేజీలు : 16

## ఇసుక మాఫియా దెబ్బకు ధ్వంసం అవుతున్న రోడ్లు



14 పేజీలో...



### దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు
# ప్రత్యేక గ్రీవెన్స్
### జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



గద్వాల ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ సేవలు, వివిధ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపకరణాలు, సర్టిఫికెట్లు, యూడీఐడి కార్డులు వంటి అంశాల్లో దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 3వ శనివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి హాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు హాజరై దివ్యాంగులకు అవసరమైన సేవలు అందజేస్తారు.ప్రస్తుతం ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తున్నప్పటికీ వారి యొక్క అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక గ్రీవెన్స్ అవసరమని భావించి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు నిర్దేశిత తేదీల్లో ఈ ప్రత్యేక గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

### కామారెడ్డి జిల్లాలో మినీ క్యాబ్ లపై
## విస్తృత తనిఖీలు
**జిల్లా ఆర్టిఏ అధికారి జే శ్రీనివాస్......**

బాన్సువాడ ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర). కామారెడ్డి జిల్లాలో గురువారం మినీ క్యాబ్ ల పై జిల్లా ఆర్టి అధికారి జె .శ్రీనివాస్ విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.

6 పేజీలో...

### అంగన్వాడి కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా
## ఆరోగ్య లక్ష్మీ కమిటీలు
**-ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని**



14 పేజీలో...

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఖీలు

**నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు --**

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరిక**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్లు లేకుండా, తప్పుడు నంబర్ ప్లేట్లతో రోడ్లపై సంచరిస్తున్న వాహనాలను గుర్తించి పలు ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు చేశారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం సరైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (సూత్రా) తప్పనిసరిగా అమర్చుకోవాలని వాహనదారులకు సూచించారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు లేదా నేరాల సమయంలో వాహనాలను గుర్తించడం కష్టమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి వాహనదారుడు చట్ట నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జీడిమెట్ల టాపిక్ సిఐ వి. నర్సింహా రావు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. రోడ్డు భద్రత కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

### బహుజన చక్రవర్తి శివాజీ చరిత్ర
## వక్రీకరణ ఆపాలి
**- శివాజీని మత, కుల పరిమితుల్లో బంధించడం సరికాదు**

**- వాస్తవ చరిత్రను యువత అధ్యయనం చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**



13 పేజీలో...

## శివాజీ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి



– ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి విద్యార్థి జీవితానికి పునాది: ప్రిన్సిపల్ రెహానా

8 పేజీలో...

## వ్యవసాయ యాంత్రికరణ పథకంలో వ్యవసాయ పనిముట్లు యంత్రాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 కార్యక్రమం లో భాగంగా రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్ల మరియు యంత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు యంత్రాలను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం వార్డు సభ్యులు 5రోజుల శిక్షణ కార్యక్రమం లో పాల్గొని దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఐూరా భాస్కర్,సర్పంచ్ గోడిసెల గంగాధర్ ఉప సర్పంచ్ నారాయణ ఎంపీడీవో విజయ లక్ష్మి ఏఈూశీ వాసవిూణూణూ తిరుపతి,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లకు ఘనంగా సన్మానం



జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన సమిండ్ల వాణి శ్రీనివాస్‌లను బీసీ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోగురువారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, బిసిల సమస్యలపై దృష్టిసారించి చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలుచూపించాలని, బీసీలకు న్యాయం చేయాలని కోరారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, చేతి వృత్తుల వారిని ఆదుకుంటామని స్వయం ఉపాధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, రాపర్తి రవి, జనార్ధన్, బండి సత్యం బేతిసత్య నారాయణ, ద్యావన పెల్లి శంకర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని కాలరాస్తున్న అధికారులు

### వినతి పత్రాలు ఇచ్చినా స్పందించని తుంగతుర్తి మండల అధికారులు

### చట్టం ఉందా? అమలు ఎక్కడ?

### - తుంగతుర్తిలో ప్రశ్నార్థకంగా సమాచార హక్కు పరిస్థితి

తుంగతుర్తి ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర) : తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టం--2005ను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన సమాచార హక్కు చట్టానికి సంబంధించిన వివరాల బోర్డులు ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది.

**వినతి పత్రాలు బుట్ట దాఖలా?**

**- స్పందించని అధికారులు**

సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి వివరాలు, దరఖాస్తు విధానం, చెల్లించాల్సిన ఫీజు, సమాచారం అందించే గడువు వంటి అంశాలను బోర్డుల రూపంలో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. అయినప్పటికీ తుంగతుర్తి మండలంలోని పలు శాఖల అధికారులు ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించడం గమనార్హం.

ఇదిలా ఉండగా, సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సంబంధిత కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించినా అధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

**ప్రజలకు సమాచారం తెలియక కార్యాలయాల చుట్టూ తిరుగుడు**

సమాచార బోర్డులు లేకపోవడంతో సామాన్య ప్రజలు తమకు కావాల్సిన ప్రభుత్వ సమాచారాన్ని ఎలా పొందాలో తెలియక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది. విద్యుత్ శాఖ, రెవెన్యూ, ఎంపీడీవో శాఖలకు సంబంధించిన అంశాల్లో సమాచారం అడగాలంటే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. పారదర్శకతకు విరుద్ధంగా అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు సమాచార హక్కు చట్టమే ప్రధాన ఆధారం. అలాంటి చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టే ప్రయత్నమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సమాచార హక్కు వికాస సమితి విన్నపం**

ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అధికారులు వినతి పత్రాలకు కూడా స్పందించకపోతే పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని సమాచార హక్కు వికాస సమితి సభ్యులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తుంగతుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని, నిర్లక్ష్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సమితి డిమాండ్ చేస్తోంది. ప్రజాస్వామ్యంలో హక్కులు కోరితే వినాల్సిందేనని, లేదంటే ప్రజలే ప్రశ్నించే ఉద్యమం తప్పదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీకి నివాళులర్పించిన జాతీయ మానవ హక్కుల కమిటీ



మల్యాల. ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : భారతీయ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేటలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి కమిటీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదని, మాతృభూమి రక్షణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ధీశాలి అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, బలహీన వర్గాల రక్షణ కోసం, మానవ హక్కుల పరిరక్షణ కోసం శివాజీ చూపిన మార్గం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన అనుసరించిన వ్యూహాలు, ధైర్యసాహసాలు చిరస్మరణీయమని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

**-కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి**

**-స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..**

**-నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది**

**-పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా**

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ: 19: ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం అంగడిపేట గేట్ వద్ద పార్టీ కార్యాలయంలో పీఏ పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన 10కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ 2సంవత్సరాల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ



నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్డు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. బోనస్ 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మాధవ రావు, స్థానిక సర్పంచ్ వెంకటయ్య,తోటకూరి పరమేష్, బొడ్డుపల్లి మహేందర్,వంగాల కృష్ణా రెడ్డి,తదితరులు ఉన్నారు.



## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

గంభీరావుపేట ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మల, దమ్మపేట మోడల్ స్కూల్ లో గురువారం ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ సంతోష్ కుమార్ ల ఆధ్వర్యంలో బాల బాలికలకు ఆరోగ్యం పరిశుభ్రత మరియు ప్రాథమిక చికిత్స కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు మరియు ఎక్సైజ్ ఎస్సై గారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు డ్రగ్స్ గంజాయి తీసుకొని విద్యార్థులు బానిసలు కాకూడదని అలాంటివారికి దూరంగా ఉండాలని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ సృజన, ఏ శ్రీలత తో పాటు విద్యార్థిన విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాల మండలంలో మిన్నంటిన శివాజీ జయంతి వేడుకలు

మల్యాల, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండలంలో మల్యాల, ముత్యంపేట,మ్యాడంపల్లి. ఓబులాపూర్, గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ యొక్క జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సమాజాన్ని భారతదేశంపై విదేశీ దూరక్రమాధారుల దాడులను ప్రతిఘటించి యుద్ధ తంత్రాలలో గెరిల్లా యుద్ధాన్ని ఈ భారతదేశానికి పరిచయం చేసిన గొప్ప యోధుడు వారి యొక్క వీరత్వాన్ని తీరాత్వాన్ని కార్యకర్తలు నాయకులు అందరూ స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## ఉజ్వల యోజన ద్వారా పోతుగల్ గ్రామంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు వంట గ్యాస్ సిలిండర్లు మరియు స్టవ్‌లు పంపిణీ చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 20 గ్యాస్ సిలిండర్లు మరియు స్టవ్‌లు మంజూరు చేసి అర్హులైన కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యులు మరియు బీజేపీ పార్టీ బూత్ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు బిజెపి పార్టీ గ్రామశాఖ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి మాట్లాడుతూ, ఇంకా పథకం ప్రయోజనం పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉజ్వల యోజన సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం మరియు కుటుంబాల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చికోటి మహేష్, మామిండ్ల బిక్షపతి,వెంకటేష్, కనకయ్య, తిరుపతి,హరిబాబు,రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బౌరంపేటలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ బౌరంపేట 295వ డివిజన్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న శివాజీ సేన యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యువత ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక దూరదృష్టి గల పరిపాలకుడు, అపార ధైర్యసాహసాలు కలిగిన యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. హిందవ స్వరాజ్య స్థాపన ద్వారా ప్రజాస్వామ్య పరిపాలనకు నాంది పలికిన మహానేతగా ఆయన సేవలను కొనియాడారు. శక్తివంతమైన శత్రువులను ధైర్యంగా ఎదుర్కొని, గెరిల్లా యుద్ధ వ్యూహాలతో తన



రాజ్యాన్ని కాపాడిన మహానుభావుడని తెలిపారు. ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని, దేశభక్తి, ధైర్యం, నిబద్ధత వంటి విలువలను అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్ రెడ్డి, మురళి యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, యువ నాయకులు విష్ణు యాదవ్ తదితరులు, శివాజీ సేన సంఘం సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయంతి వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

## అల్పాహార ప్రియులకు సరికొత్త రుచుల 'పరిమళాస్' కిచెన్ ప్రారంభం

**- ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపి. వివేకానంద్**

**- వ్యాపారంలో నాణ్యత, సేవాభావం ముఖ్యమని సూచన**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): అల్పాహార ప్రియులకు వినూత్న రుచులను పరిచయం చేస్తూ 132-జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ గాయత్రి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'పరిమళాస్' కిచెన్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి. వివేకానంద్ శుభారంభం చేశారు. మాధవ రెడ్డి, రోహిత్ ఆధ్వర్యంలో ఈ ఆహార కేంద్రం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రాంతీయ ప్రజలకు శుభ్రతతో కూడిన నాణ్యమైన అల్పాహార వంటకాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అవసరమని, ఆ దిశగా 'పరిమళాస్' కిచెన్ మంచి సేవలందించాలని ఆకాంక్షించారు. వినియోగదారుల విశ్వాసమే వ్యాపార విజయానికి పునాది అని, నాణ్యతలో రాజీపడకుండా సేవలందిస్తే ఈ కేంద్రం మంచి పేరు గడించగలదని సూచించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ కిచెన్ ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచిస్తూ, వ్యాపారంలో నిజాయితీ, పరిశుభ్రత, వినయపూర్వక సేవలు అత్యంత



ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంతీయంగా అల్పాహార ప్రియులకు కొత్త రుచులను అందించే కేంద్రంగా 'పరిమళాస్' కిచెన్ గుర్తింపు పొందాలని ఆశాభావం వ్యక్తమైంది.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

**- శివస్ఫూర్తి సందేశాలతో మార్మోగిన కాలనీలు**

**- యువతకు ఆదర్శంగా శివాజీ జీవితం**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): హిందూ స్వరాజ్య స్థాపకుడు, అపార పరాక్రమానికి ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పలు కాలనీల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. దేశభక్తి, ధైర్యసాహసాలకు చిరస్మరణీయమైన శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు భక్తి, ఉత్సాహ వాతావరణంలో సాగాయి. ఈ కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్ సేవలను స్మరించారు. రాఘవేంద్ర కాలనీలో శ్రీ ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన దేశభక్తి, పరిపాలనా దక్షత, ప్రజాహిత పరిపాలనను కొనియాడారు. శివాజీ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

శ్రీరామ్ నగర్ కాలనీ (గాయత్రి నగర్)లో నిర్వహించిన జయంతి వేడుకల్లో స్థానిక నాయకులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. స్వరాజ్య స్థాపన ద్వారా దేశ గౌరవాన్ని



కాపాడిన మహానేతగా ఆయనను స్మరించారు. శ్రీనివాస్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ భారతదేశ రక్షణ కోసం చేసిన త్యాగాలు, పరాక్రమ గాథలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత శివాజీ జీవితం నుంచి స్ఫూర్తి పొంది నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో శ్రీ ఆర్య క్షత్రియ సంఘం సభ్యులు, వివిధ కాలనీల వాసులు, జీడిమెట్ల డివిజన్‌కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. శివస్ఫూర్తి నినాదాలతో కాలనీలు మార్మోగి ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు



అలంపూర్ ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఐజ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గోపాల కృష్ణ ఆధ్వర్యంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ శివప్ప, నరసింహులు, బజారి, ఆర్ఎస్ఎస్ శాఖ సంబం ధించిన కార్యకర్తలు, గ్రామ యువకులు పెద్దలు పాల్గొనడం జరిగినది.

## నేడు అచ్చమ్మకుంట తండాలో ఉచిత వైద్య శిబిరం

దేవరకొండ: 19 : విజన్ ఆంధ్ర న్యూస్: దేవరకొండ మండలం అచ్చమ్మకుంట తండా గ్రామపంచాయతిలో శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఉంటుందని వీ.ా.న్యా సోనియా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... వృద్దులకు బి.పి, షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలందరూ తప్పకుండా ఇట్టి క్యాంప్ లో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

## పోతుగల్ లో టీపి నిర్ధారణ క్యాంపు నిర్వహణ



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గురువారం రోజున గ్రామపంచాయతీ ఆవరణంలో క్షయవ్యాధి (టీబీ) నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో గ్రామస్థులందరికీ దగ్గు, దమ్ము, తేమడ వంటి లక్షణాలపై పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ టీబీ వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, అయితే మొదటిదశలోనే గుర్తించి పూర్తి కోర్సు మందులు వాడితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పడటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే టీబీ వ్యాధి గాలి ద్వారా వ్యాపించే వ్యాధి కావడంతో జాగ్రత్తలు పాటించడం, మాస్క్ వినియోగం, శుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం టీబీ నివారణకు ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందిస్తోందని, ఎవరూ భయపడకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అఫీజ, హెచ్ వి. ఎల్లగుండమ్మ, ఏఎన్ఎం రేఖ, ఆశాలు మాధవి, లావణ్య, సుజాత, దేవలక్ష్మి, కల్పన, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొని క్యాంపును విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకున్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెద్ద అడిశేర్లపల్లి: : రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది. రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదు కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు. కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడుతున్నారు రైతులు. అంగడిపేట గేట్ వద్ద యూరియా ఆన్లైన్ బుక్కింగ్ రద్దు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ...ఫోన్ వాడడం సరిగ్గా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటీపీలు లాంటివి చేసి ఎలా యూరియాని బుక్ చేసుకోగలుగుతారని ప్రశ్నించారు.యూరియా



యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలని అన్నారు. యూరియా యాప్ వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 90% మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని వినియోగించుకోలేక పోతున్నారని అన్నారు.ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

దేవరకొండ: 19 : దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీ చౌరస్తాలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ప్రజా సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ కంబాలపల్లి వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు,ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొత్తం సహదేవుడు మాట్లాడుతూ....తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు ధీశాలి రాజా నీతిజ్ఞుడు పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు దేశభక్తికి మారుపేరు ధీరత్వానికి నిలువెత్తు నిదర్శనం సహసానికి స్వభిమానానికి నిలువెత్తు రూపం ఛత్ర పతి శివాజీ మహారాజు అని అన్నారు. పాటించిన ధర్మ నీరతి సర్వమత సమ భావన నేటికి ఆచరణీయం.వారు చూపిన బాట తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.కోట్లాది భారతీయులకు శౌర్యం పరాక్రమం నాయకత్వానికి నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహా యోధుడని కొనియాడారు. భారతదేశ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భారత ముద్దుబిడ్డ, స్త్రీ ని గౌరవించిన బహుజన చక్రవర్తి ధర్మ పాలనకు ప్రతి రూపంగా నిలిచిన ఛత్రపతి మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట్ వికలాంగుల సంఘం నాయకులు వీరయ్య ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు మీఖీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొండ్రపల్లి పెద్ద నగేష్ ఎమ్మార్పీఎస్ చందంపేట మండల అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్ సలాం మద్దిమడుగు నవీన్ కృష్ణ ఎర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మహాదేవపురం--దేవేందర్ నగర్ ప్రాంతాల్లో**

**ఉత్సాహభరితంగా నిర్వహణ**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం పరిధిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాదేవపురం, దేవేందర్ నగర్, హెచ్.ఎ.ఎల్ కాలనీ ప్రాంతాల్లో శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శివాజీ మహారాజ్ దేశభక్తి, పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇలాంటి మహనీయుల జయంతులు సమాజంలో దేశభక్తి భావనను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తి వాతావరణంలో ముగిసింది.

# ఛత్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి

**ఛత్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి**

**రక్తదాన శిబిరంలో పాల్గొన్న**

**మాజీ మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్**

గద్వాల ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఛత్రపతి శివాజీ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ జిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గద్వాల పట్టణం బీరెల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ మాట్లాడుతూ..

యువత ఛత్రపతి శివాజీ వ్యక్తిత్వాన్ని, ఆయన పోరాటాలకు సంబంధించిన చరిత్రను చదివి స్ఫూర్తి పొందాలన్నారు.

రాజభూపాల్‌గౌడ్ మాట్లాడుతూ



యువత అన్ని మతాల వారిని గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నిత్యం ఎంతో మంది రక్తం దొరకక తనువు చాలిస్తున్నారని,ప్రతి ఒక్కరు ఏడాదిలో రెండుసార్లు రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్, 2వ వార్డ్ ఇంచార్జ్ దివ్య రంజిత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సామాగ్రి పంపిణి

## చేసిన సర్పంచ్ గేడం అమృత్ రావ్

గాదిగూడ,19(విజన్ ఆంధ్ర): మండలంలోని ఖడ్డోడి గ్రామ పాఠశాల విద్యార్థులకు గురువారం సర్పంచ్ గేడం అమృతరావ్ పలకలు బలపలు,పుస్తకాలు, విద్యా సామగ్రి అందజేశారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పనలో సర్పంచ్ అమృత్ రావ్ చేస్తున్న కృషిని అభినందించారు. పలకలు విద్యా సామగ్రి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.చదువే అన్నింటికీ మూలమనీ,చదువు ఎడల శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఆదివాసీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను సుచించారు.గ్రామ యువత తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన ఐజ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం



అలంపూర్ ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపల్ చైర్మన్‌గా సియం సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో వారిని ఐజ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్ ని, వైస్ చైర్మన్ మాల నరసింహులుని యూనియన్ సభ్యులు పుష్పగుచ్చాలతో అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధిలో, విద్యా వ్యవస్థ బలోపేతంలో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐజ ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ నాయకులు,ఇతర సభ్యులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏ ఓ పై చట్టరమైన చర్యలు తీసుకోవాలి

– రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన మండల వ్యవసాయ అధికారి..

– బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్..



చిగురుమామిడి,ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర): చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామానికి చెందిన రైతు పిల్లి తిరుపతి మంగళవారం రోజున ఆన్లైన్ లో రెండు యూరియా బస్తాలు బుక్ చేసుకున్నాడు బుక్ అయిన యూరియా బస్తాలు తనకు కాకుండా వేరే వాళ్లకు ఇచ్చారని ఈ విషయం వివరణ కోరుటకు స్థానిక వ్యవసాయ అధికారి ఏ ఓ ఫోన్ చేసి అడగగా రైతులను వాడు విడి అంటూ అన్ని మూసుకొని నేను చెప్పింది విను అని బెదిరించాడని పిల్లి తిరుపతి తెలుపగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించి వారి సమస్యలు తెలుసుకొని వారికి న్యాయం చేయవలసిన అధికారి ఈ విధంగా మాట్లాడి బెదిరించడం మండల పార్టీ పక్షాన ఖండిస్తున్నామని కావున వెంటనే మండల వ్యవసాయ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కు, వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పిల్లి తిరుపతి బుర్ర మహేందర్ జంగా శ్రీనివాస్ రెడ్డి గుళ్ళ సంతోష్ పడాల శ్రీనివాస్ పెండ్యాల రాజేందర్ సిద్దెంకి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లోకారి(కే)లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



గాదిగూడ,ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని లోకారి(కే) గ్రామంలో కొమరం భీం చౌరస్తా వద్ద గురువారం ఛత్రపతి శివాజి మహారాజ్ 396వ జయంతి వేడుకలను సర్పంచ్ మండాడి పుష్పలత జాకు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఆయన చూపిన ధైర్యం అభిమానం ప్రజాహితం పట్ల మన అందరికీ స్ఫూర్తిదాయకం నిబద్ధత స్ఫూర్తిదాయకం అన్యాయానికి తలవంచని ప్రజలే రక్షణే పరమ ధర్మం అనే భావంతో ఆయన నిర్మించిన స్వరాజ్యం ఈ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.ఇదే మార్గంలో నేటి తరాలు ముందుకు సాగాలని సామాజిక న్యాయం స్వాభిమానం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ అడ్వకేట్ కామెడీ భగవాన్ పిలుపునిచ్చారు.వారి వెంట గాదిగూడ మండల మాజీ వైస్ ఎంపీపీ మర్సివనే యోగేష్,గ్రామ పట్టేల్ మెస్రం భీంరావు, మాజీ సర్పంచ్ మెస్రం దేవురావ్, మాజీ ఎంపీటీసీ సిడం నాగోరావ్,మడవి నటరాజ్,సుధాకర్ వాలే శంకర్, గ్రామ ప్రజలు కొమరం భీం యూత్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి హోమ్స్‌లో ఘనంగా 'పరిమిలా కిచెన్స్' ప్రారంభం

## ప్రారంభోత్సవానికి హాజరైన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో గోదావరి హోమ్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "పరిమిలా కిచెన్స్" ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా నాణ్యమైన ఆహార సేవలను అందించేందుకు యువ వ్యాపారవేత్తలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందితేనే ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజలకు రుచికరమైన, శుభ్రమైన వంటకాలను అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించాలని యజమాని మాధవ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దుకాణ యజమాని మాధవ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసమే తమకు బలమని, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ సేవలందిస్తామని తెలిపారు. స్థానికుల ఆదరణతో పరిమిలా కిచెన్స్‌ను మరింత విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులకు స్వాగతం పలికి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు

# యూరియా యాప్ రద్దు చేయాలని భారీ ధర్నా

పెద్ద అడిశేర్లపల్లి, 19 : రాష్ట్రంలో యూరియా యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది. రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదు కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది. రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు.కసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని బాధపడుతున్నారు రైతులు....అంగడిపేట గేట్ వద్ద యూరియా ఆన్లైన్ బుక్కింగ్ రద్దు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ...ఫోన్ వాడడం సరిగ్గా తెలియని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఫెర్టిలైజర్ ఈ యాప్ ని ఉపయోగించి ఓటీపీలు లాంటివి చేసి ఎలా యూరియాని బుక్ చేసుకోగలుగుతారని ప్రశ్నించారు.యూరియా యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలని అన్నారు. యూరియా యాప్ వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ 90% మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ని వినియోగించుకోలేక పోతున్నారని అన్నారు.ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు



### కామారెడ్డి జిల్లాలో మినీ క్యాబ్ లపై

# విస్తృత తనిఖీలు

జిల్లాలో ఆటో రిక్షాలు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రత ను ప్రధానం గా దృష్టి లో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భం గా బాన్సువాడ ప్రాంతం లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు వాహనాలను గుర్తించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఇర్షాద్, సంబంధిత వాహనాల ను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు. అదే విధంగా, ఆటో అడ్డాల వద్ద డ్రైవర్ల కు రహదారి భద్రతా నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ. విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల కు పంపే సమయం లో వారు సురక్షితమైన అనుమతులున్న వాహనాల లో నే ప్రయాణిస్తున్నారా అన్న విషయాన్ని తప్పని సరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాల ని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## తోటపల్లిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



### ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ బంక లక్ష్మీచందు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీచందు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో భాగంగా హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో ఈజీఎస్ మరియు డిఎంఎఫ్టీ నిధుల ద్వారా వివో కార్యాలయం, అంగన్వాడి కాంపౌండ్ వాల్ కల్వర్టు, గ్రామ పాఠశాల ప్రహరీ గోడ వివిధ పనుల కోసం గురువారం భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో ప్రతి గ్రామంలో ఉన్నటువంటి పనులను పూర్తిచేయాలని హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్పోర్ట్స్ కమిటీ ఇన్చార్జ్ వెన్న రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాంధీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంపర సంపత్, పంచాయతీ సెక్రటరీ మహేందర్, మానుక రాజ్ కుమార్, వార్డు మెంబర్ కొంగరి సరూప మల్లేష్, బొంగోని రేణుక రమేష్, దొంతరవేణి మమత, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వెన్న మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి...

బోధన్, ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర) : బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి,ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ముఖ్య అతిథులుగా పిట్ల కృష్ణ మహారాజ్, జిల్లా దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రసాద్ పటేల్, మహారాష్ట్ర భజరంగ్ దల్ ఉపాధ్యక్షులు గజానన్ పటేల్, ప్రముఖ వక్త జిల్లా ధర్మ జాగరణ–టోలి ఉమేష్ దాండేగావ్ కార్ విచ్చేశారు. చిన్న మావంది గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, యువకులు ఏకమై గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి గ్రామ



సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జ్యోతి శంకర్, పెద్దలు ప్రకాష్ పటేల్, నానా పటేల్, శ్రీనివాస్, గంగాధర్, బాబు, జనని యూత్ సభ్యులు అశోక్, బాలు, రాము, సతీష్, మహేష్, శివ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు

మర్కుక్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల లో భాగంగా గురువారం రథోత్సవం, చక్ర తీర్థం,పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి,ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు గోలి నరేందర్, రోజా శ్రీనివాస్, మాట్లాడుతూ అందరికీ శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని, పురాతన ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసమని, బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఆలయ పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని ఇందుకు దాతలు ముందుకు వచ్చారని ఇంకా విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ, సభ్యులను



సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆలయ ధర్మకర్త వెంకట నరసింహ శర్మ, మాజీ సర్పంచ్ రాములు గౌడ్,సృజన్ శర్మ, తమ్మలి వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, గుడాల అశోక్, మహిపాల్ రెడ్డి, కుమార్, యాదవరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## యువత చత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి

కొల్లాపూర్ ఫిబ్రవరి 19 : (విజన్ ఆంధ్ర) : మొఘల్ సామ్రాజ్యంపై ఉక్కు పాదం మోపి భారతదేశానికి విముక్తిని ప్రసాదించిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పెంట్లవెల్లి భరత్ చంద్ర బజరంగ్దళ్ సభ్యులు అన్నారు. ఫిబ్రవరి 19 చత్రపతి శివాజీ 396 వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం వద్ద బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొని చత్రపతి శివాజీకి ఘన నివాళులర్పించారు. పెంట్లవెల్లి మండలం గోప్లాపూర్ గ్రామంలో భవాని యూత్ సంఘం నాయకులు గ్రామస్తులతో కలిసి నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బజరంగ్దళ్ నాయకుడు మాట్లాడుతూ, ఆ రోజుల్లో భారతదేశంపై మొఘల్ సామ్రాజ్య వ్యక్తులు దౌర్జన్యంగా దండయాత్ర చేస్తూ భారతదేశంలో ఉన్న దేవాలయాలను ధ్వంసం చేస్తు భారత స్త్రీలపై దాడులు చేసిన మొగల్ సామ్రాజ్యంపై భారతదేశానికి రాజుగా ఉంటూ మొగల్ సామ్రాజ్యంపై దండయాత్ర చేసిన మరాఠీ వీరుడైన చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటం మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన గుర్తు చేశారు. అలాగే ఆరోజు చేసిన ఉద్యమం 396 సంవత్సరాలు అయినా నేటి



యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయిందని ఆయన అన్నారు. ఔరంగజేబు లాంటి ఒక నీచున్ని మట్టుకలిపి భారతదేశానికి విముక్తిని ప్రసాదించిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన పోరాటాన్ని భారతదేశ యువత స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం భారతదేశ యువతకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోప్లాపూర్ చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేసిన భవాని సంఘం సభ్యులు పెంట్లవెల్లి మండల వివిధ గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశభక్తి ధైర్య సహసాలకు మారు పేరు ఛత్రపతి శివాజీ

### మల్లూర్ లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

మల్లూర్. ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర : దేశభక్తి ధైర్య సాహసాలకు మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని వారి జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని యూత్ నాయకులు బండి రణదీర్ రావు, సుంకరి సాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాడిచెర్ల హనుమాన్ సెంటర్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం మొగల్ రాజులను ఎదురించి పోరాడిన యోదుడని హిందూ ధర్మ పరిరక్షణ కోసం వారు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. తన



రాజ్యంలోని ఆడవాళ్లు అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను సైతం తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. శివాజీ మహారాజ్ కు ఉన్న దేశభక్తి, ధైర్య సహసాలు పరిపాలనలో చూపిన ప్రతిభ నేటి యువతకు ఆదర్శమని పేర్కొని శివాజీ మహారాజ్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ మల్ల మోహనరావు, తెలంగాణ ఉద్యమ కారులు పోలోజు సత్యనారాయణ పాల్గొన్నారు. యూత్ నాయకులు ముడితనపెల్లి మల్లికార్జున్, పెద్ది మధూకర్, తిక్క వినయ్, రావుల రాహుల్, శేనం నిఖిల్, రావుల శశి, పైడాకుల సందీప్, జె రాజేందర్, సాయి చరణ్, ప్రదీప్, అబినవ్, అఖిల్, లడ్డూ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంకుడు సాగుతో రైతులకు సుస్థిర ఆదాయం



## గడ్డిపల్లి కే వి కే లో ముగిసిన శిక్షణ కార్యక్రమం

గరిడేపల్లి ఫిబ్రవరి 20 విజన్ ఆంధ్ర : గరిడేపల్లి మండల కేంద్రంలోని గడ్డిపల్లి కెవికె లో వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో, కుంకుడు సాగు మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డి.నరేష్ మాట్లాడుతూ.. కుంకుడు సాగు ద్వారా రైతులు స్వయం ఉపాధి పొందే మార్గాలను వివరించారు.

విలువ ఆధారిత ఉత్పత్తులతో లాభాలు

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ.. కుంకుడు పంట రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. కేవలం కుంకుడు కాయలను అమ్మడమే కాకుండా, వాటిని ప్రాసెసింగ్ చేసి పొడి, షాంపూలు, సబ్బులు వంటి సహజ సిద్ధమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.

బ్యాంకు రుణ సదుపాయాలు

గ్రామీణ యువత, మహిళలు కుంకుడు ఉత్పత్తుల తయారీకి చిన్న తరహా పరిశ్రమలు (ప్రాసెసింగ్ యూనిట్స్) స్థాపించుకోవడానికి బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలను హరి ప్రసాద్ వివరించారు. రైతులు సంఘాలుగా ఏర్పడి ఉమ్మడి మార్కెటింగ్ చేపడితే మరింత మెరుగైన ధర లభిస్తుందని నరేష్ వెల్లడించారు.

సాంకేతిక మెళకువలు – శిక్షణ

సూర్యాపేట ఉద్యాన శాఖ అధికారి మహేష్, శాస్త్రవేత్త సి. హెచ్. నరేష్ కుంకుడు మొక్కల పెంపకం, సంరక్షణ, కోత అనంతర యాజమాన్య పద్ధతులు మరియు ఉత్పత్తుల తయారీపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.

– తక్కువ పెట్టుబడితో ఎక్కువ కాలం రాబడిని ఇచ్చే పంట.
– సహజ ఉత్పత్తులకు మార్కెట్‌లో పెరుగుతున్న గిరాకీ.
–స్వయం సహాయక సంఘాలు, యువతకు స్వయం ఉపాధికి చక్కని అవకాశం.

ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కిరణ్, సుగంధి, నరేష్‌తో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్తులో కుంకుడు సాగును విస్తృతంగా చేపడతామని రైతులు ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు.



## చిన్న బుగ్గరాంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మాహారాజ్ జెండ అవిష్కరణ

నేరడిగొండ (విజన్ ఆంధ్ర) :15 నేరడిగొండ మండల కేంద్రంలోని చిన్న బుగ్గరంలో జెండా ఆవిష్కరణ.బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 287వ సందర్భంగా 15 ఫిబ్రవరి ఆదివారం రోజున చిన్న బుగ్గరాం తండాలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ .భోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించరు అనంతరం గ్రామ నాయక్ మాట్లాతూ మద్యం నిషేధించాలి వల్ల కలిగే నష్టంలు మాత్రమే యువకులు సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలి గ్రామ నాయక్ సూచించారు ఈ కార్యక్రమానికి రాథోడ్. చాత్రునాయక్.రాథోడ్. ఉత్తమ్. మాజీ సర్పంచ్ పవార్ విలాస్ రావు. పవార్ లక్ష్మిన్. ఆడే. బాబియ్యా. రాథోడ్ వసత్. ఉప సర్పంచ్ జాదవ్ రూప్ చంద్. పవార్ సోమేశ్వర్. కేతావత్. ధారా సింగ్. జాదవ్. రాజు.పూజారి. జాదవ్. సుధాకర్. నాందేవ్ రాథోడ్. గ్రామ కామటి నారాయణ రాథోడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 124 మంది రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద పరికరాల పంపిణీ

### సబ్సిడీ పథకాలను అధికారులు రైతులకు సమగ్రంగా వివరించాలి: ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ) : దేశానికి అన్నం పెట్టే రైతు అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీపై యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆరు మండలాలకు చెందిన అర్హులైన 124 మంది రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం సబ్సిడీ ఆధారంగా అందిస్తున్న యాంత్రీకరణ పథకం ద్వారా రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకుని ఖర్చులను తగ్గించుకోవచ్చని, దిగుబడులను పెంచుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొంటూ, ఉచిత విద్యుత్ సరఫరా, సబ్సిడీ పరికరాల పంపిణీ వంటి చర్యలు రైతులకు ఊతమిస్తున్నాయని చెప్పారు. అధికారులు ప్రతి పథకంపై స్పష్టమైన అవగాహన కల్పించి అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు.

భవిష్యత్తులో కూడా వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపే దిశగా రైతులు ముందడుగు వేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏడిఏ రమేష్ బాబు, ఎంపీడీవో శేషు కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కంఠమయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, అలాగే మద్దిరాల, నాగారం, నూతనకల్, అర్వపల్లి మండలాల వ్యవసాయ అధికారులు అనిషా, కృష్ణకాంత్, గణేష్ తదితరులు, ఆయా మండలాల ఏఈఓలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల లైసెన్స్ సర్వేయర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చింతకింది అర్జున్

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్: రాజన్న సిరిసిల్ల లైసెన్స్ సర్వేయర్ అసోసియేషన్ 2026 సంవత్సరానికి సంబంధించిన ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం జిల్లాలోని లైసెన్స్ సర్వేయర్లు పాల్గొనగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది.ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకింది అర్జున్, ఉపాధ్యక్షులు రుద్ర సాయి, కావాటి మహిపాల్, క్యాషియర్‌గా కొంపల్లి వసుంధర, సెక్రెటరీ కీసర భరత్ అడ్వైజర్లు పసుల అంజయ్య, భూక్య చంద్రం ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల సమస్యల పరిష్కారం, వృత్తి అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. సర్వేయర్ల మధ్య ఐక్యత పెంపొందించి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సేవలను మరింత మెరుగుపరచడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన లైసెన్స్ సర్వేయర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు లక్ష 45 వేల రూపాయల విరాళం...

ప్రభుత్వ పాఠశాలకు లక్ష 45 వేల రూపాయల విరాళం...

పెన్ పహాడ్, ఫిబ్రవరి 19( విజన్ ఆంధ్ర) :- మన ఊరు మనబడి అభివృద్ధి,విద్యార్థుల ప్రగతికి గ్రామ పూర్వ విద్యార్థులు ముందుకు రావడం ఒక వరము అని ప్రధానోపాధ్యాయులు పిండగ నరసయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న అన్నారు.

గురువారం మండల పరిధిలోని యుపిఎస్ దోసపహాడ్ పాఠశాల యందు గ్రామానికి చెందిన కొండేటి లక్ష్మమ్మ,కోటయ్య గారి పుణ్య దంపతుల కుమారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసి అమరుడైన క్రీస్తు శేషులు కొండేటి వేణుగోపాల్ రెడ్డి గారి అన్నగారైన డాక్టర్ శ్రీ శ్రీనివాస రెడ్డి మీాజూఎణ ప్రభుత్వ రంగ సంస్థల ఇండియన్ ఆయిల్ ల్యాబ్ ఇంచార్జి గారి పుట్టినరోజు సందర్భంగా తన పూర్వ గురువు పసుపులేటి సుదర్శన్ రెడ్డి లేట్ గారి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల ప్రగతిలో ముందున్న వారికి ప్రోత్సాహకాల బహుమతుల కోసం లక్ష 45 వేల రూపాయలను తన తల్లి లక్ష్మమ్మ గారిచే పాఠశాలకు



అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇట్టి రూపాయలను గ్రామంలోని ఏడవ,పదవ తరగతి పరీక్షలలో ప్రథమ స్థానములో ఉత్తీర్ణత సాధించిన , వివిధ పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు సంవత్సరానికి 35,000వేల రూపాయల నగదు , ఫీల్డ్, మెమొంటోలు అందజేయనున్నట్టు తెలిపారు చిన్ననాటి గురువు సేవలు, తరగతి గదిలో వారు నేర్పిన క్రమశిక్షణ, విద్యా బోధనలను గురించి విద్యార్థులు ఈనాటికి కూడ గుర్తు చేసుకోవడం అభినందనీయమన్నారు. సమాజంలో గురువులు అంకితభావంతో పనిచేసిన వారిని విద్యార్థులు మనసులో ఎల్లప్పుడు స్మరించుకోవడం సంతోషదాయకమన్నారు. 9 సంవత్సరాల నుండి వేణుగోపాల రెడ్డి సేవా సమితి గౌరవ అధ్యక్షులు కొండేటి సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలోని వివిధ మండలాలలో స్వాతంత్ర్య స్ఫూర్తి కి సమరయోధుల త్యాగాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రల పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా కొండేటి లక్ష్మమ్మ గారిని,పాఠశాల గోడలపై జాతీయ నాయకుల చిత్రాలను 8500 రూపాయలతో వేయించిన గద్దల వెంకటరమణ నాగయ్య గారిని శాలువాలు మెమొంట్లతో సన్మానించడం, జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వలపట్ల లింగయ్య, దొంగరి అశోక్, కార్యదర్శి జానీ వర్మ, గద్దల నాగయ్య, వలపట్ల సోమయ్య, ఉపాధ్యాయులు కే కళ్యాణి, విజయ కుమారి, వై వెంకన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్ డిపోలో గురువారం రోజున ఫిబ్రవరి 24న చలో సెక్రటరియట్ ఎదుట ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆర్టీసీ జేఏసీ ఆధ్వరంలో గురువారం తెల్లవారుజామున ఆవిష్కరించడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని మన ఆత్మగౌరవం కోసం, కార్మికుల సమస్యల కోసం చలో సెక్రటేరియట్ కార్మికుల సమస్యలపై ఈనెల 24న సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టశీ అని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులు ఉద్యోగస్తులు పాల్గొని మన హక్కులు, మనకు రావాల్సిన బకాయిలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ఎలక్ట్రికల్ బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలి, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలి, మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి, అన్ని కేటగిరిలో పనిచేస్తున్న ఉద్యోగాలకు పని భారం తగ్గించాలి,ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలుకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి,ట్రేడ్ యూనియన్లకు పునర్దించాలి డిమాండ్ల సాధనకై తరలిరండి. జయప్రదం చేయండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీఆర్ఎమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కే.ఎస్.చారి సురేష్, భాస్కర్ ,శైలజ, రాజేశ్వరి, సునీత, శ్రీశైలం మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వల్ల నష్టాలు, హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



కడప,ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర ) జిల్లాలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన హక్కులు.. తదితర అంశాలపై. ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ పీడి పి. రమాదేవి పేర్కొన్నారు. గురువారం కడప కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత శాఖ ఆధ్వర్యంలో. బాల్య వివాహల వలన కలిగే నష్టాలు, ఆరోగ్యపర, కుటుంబపర, చట్టపరమైన సమస్యల పరిష్కారాలపై అవగాహన కలిగించే. ర్యాలీని ఐసిడిఎస్ పిడి పి. రమాదేవి ప్రచార రథయాత్ర వాహనాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బాల్య వివాహరిత భారత్" వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, ఆరోగ్యపర, కుటుంబపర, చట్టపరమైన సమస్యల పరిష్కారాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు చేయటం వలన ఎదురయ్యే సమస్యలపై జిల్లాలోని అన్ని మండలాల్లో అందరూ అవగాహనపెంచుకోవాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహ చట్టం గురించి తప్పక అవగాహన ఉండాలని ఆడపిల్లలని ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారన్నారు. ఆడపిల్లలని చిన్న వయసులోనే పెళ్లి చేయకూడదని వారిని ఉన్నత చదువులు చదివించినప్పుడు వారు ఎవరి పైనా ఆధారపడకుండా మనోధైర్యంతో అనుకున్న లక్ష్యాలనుచేరుకుంటారన్నారు. ఈ మన అందరూ గ్రహించి ఎక్కడ కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా బాల్య వివాహాలు జరపకుండా చర్యలుంక్కు ఒకవేళ బాల్య వివాహాలు జరిపే ప్రయత్నం జరుగుతున్నట్లయితే 1098కి సమాచారం ఇవ్వాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి శోభారాణి, సూపర్వైజర్స్ =జుబా స్వచ్ఛంద సంస్థ కడప వారు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.ఆర్ సుభాష్ యాదవ్ గారు, మరియు సిబ్బంది, వన్ షాప్ సెంటర్ సిబ్బంది, డివిఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికైన నాగేండ్ల. వెంకట సుబ్బారెడ్డి

బద్వేలు, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) స్థానిక నియోజకవర్గం, బద్వేలు మండలం ఎత్తి రాజు పల్లె గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మరియు అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకట సుబ్బారెడ్డి వాజ్ పేయి అద్వాని సేవా సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22 ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా నిరంతరం సమాజంలో సేవలు చేస్తున్నటువంటి వారికి ఆన్లైన్ ద్వారా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరుమీద అవార్డ్స్ అందించడం జరిగిందని తెలిపారు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలని ఆయన రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 20 సంవత్సరాల నుండి జర్నలిస్టుగా, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేస్తున్న వెంకటసుబ్బారెడ్డికి ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 2026 అవార్డుకు ఎన్నిక కావడం జరిగిందన్నారు ఈసందర్భంగా నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా సమాజంలో చేస్తున్న సేవలను గుర్తించి నాకు స్వాతంత్ర్య సమరయోధుడు అయిన నరసింహారెడ్డి పేరు మీద అవార్డు అందించినందుకు నాకు చాలా ఆనందంగా, సంతోషంగా ఉన్నాదని తెలిపారు. వాజ్పేయి అద్వానీ సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డికి, అదేవిధంగా నాకు ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు

# శివాజీ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి

చేవెళ్ల,ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని సంస్కృతి స్కూల్ ప్రిన్సిపల్ రెహానా అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పామేన వార్డు పరిధిలోని సంస్కృతి స్కూల్లో గురువారం శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రెహానా ఉపాధ్యాయులతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహానా మాట్లాడుతూ... బాల్యం నుంచే లక్ష్యసాధనకు కట్టుబడి ఉన్న మహానాయకుడు శివాజీ అని వివరించారు. అన్యాయానికి ఎదురు నిలబడే ధైర్యమే ఆయనను చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందన్నారు. దేశ రక్షణ కోసం ప్రజల ఐక్యత ఎంత ముఖ్యమో ఆయన జీవితం తెలియజేస్తుందని చెప్పారు. క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం విజయానికి మూలాధారమని విద్యార్థులకు సూచించారు. చదువుతో పాటు మంచి విలువలు అలవర్చుకున్నప్పుడే నిజమైన వ్యక్తిత్వం ఏర్పడుతుందని తెలిపారు. సంకల్పబలం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన చరిత్ర ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశభక్తి భావం ప్రతి యువతలో పెరగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని గౌరవిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. నిజాయితీ, సేవాభావం ద్వారా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. శివాజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.

# లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఫిబ్రవరి 19 : (విజన్ ఆంధ్ర )తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువారం ఆర్మూర్ మండలం మునిపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపించిన దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు తలుపు తడతాయని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలను వీడిన కూడా తోటి విద్యార్థులను, గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో రాణించడం ద్వారా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మార్గనిర్దేశం చేశారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారికి, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపల్ అనూష, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కాన్వకేషన్ విజయవంతం అందరి బాధ్యత

## -వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



కడప ఫిబ్రవరి 19: యోగి వేమన విశ్వవిద్యాలయం కాన్వకేషన్ నిర్వహణ విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరి బాధ్యత అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. ఒకేసారి 11వ, 12వ 13వ 14వ స్నాతకోత్సవాలను నిర్వహించాల్సిన రావడం వల్ల అత్యంత జాగ్రత్తతో ఎవరి విధులను వాళ్ళు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. కాన్వకేషన్ నిర్వహణకు సంబంధించి 14 కమిటీల కన్వీనర్లతో గురువారం వైస్ ఛాన్సలర్ తన ఛాంబర్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఉన్న 20 రోజులను ప్రభావవంతంగా వినియోగించుకోవాల్సి ఉందన్నారు. కమిటీల వారీగా నిర్వహించాల్సిన పనులపై చర్చించారు. సభా వేదిక గురించి అభిప్రాయాలను తీసుకున్నారు. అందరూ నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో బాధ్యత కులసచివులు ఆచార్య పి. పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి కృష్ణారావు కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి.!

బాన్సువాడ ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర). కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామం లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనం గా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎల్లగోని కిష్టవ్వ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు ఘటించారు. ఈసందర్భంగా యువకులు గ్రామంలో ప్రధాన వీధులలో డీజే చప్పుళ్లతో, దేశభక్తి నినాదాల తో శోభాయాత్రను నిర్వహించారు. జెండాలతో మార్మోగిన వీధులు బ్యానర్లు కాషాయ జెండాల తో గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణన్ని సంతరించుకుంది. యువత శివాజీ జై కారాల తో ఊరంతా మార్మోగించారు. దేశభక్తి గీతల మధ్య ర్యాలీ ఉత్సాహభారితంగా కొనసాగింది. చరిత్రలో చిరస్థాయి నాయకుడు స్వరాష్ట్ర స్థాపన కోసం కృషిచేసిన శివాజీ మహారాజ్ పరిపాలన దక్షత, ధైర్య సాహసాలు, యుద్ధ వ్యూహాలు, భారత చరిత్ర లో చిరస్థాయిని నిలిచాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. శత్రువుల పై అజయస్ఫూర్తితో పోరాడి స్వరాజ్య స్థాపన చేసిన మహనేత గా ఆయన ను కొనియాడారు. యువతకు స్ఫూర్తిదాయకంగా సందేశం మధ్య రాలి ఉత్సాహభరితంగా కొనసాగింది. చరిత్రలో చిరస్థాయి నాయకుడు స్వరాష్ట్ర శత్రువులపై అజయస్ఫూర్తితో స్వరాజ్య స్థాపన చేసిన మహనేతగా ఆయనను కొనియాడారు. సందేశం దేశభక్తి ఐక్యత భావాలతో ముందుకు సాగాలని శివాజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని నాయకులు యువతకు పిలుపునిచ్చారు. సమాజ సేవలో ముందుండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు దిల్ రాజ్ గౌడ్, ఉపసర్పంచ్ బంజ నాగభూషణం, మాజీ ఎంపిటిసి జెట్టి హనుమాన్లు, విడిసి చైర్మన్ జెట్టి మొగలాకర్ రావు, చాకలి సాయిబాబా, వసంత్ రావు, సాయిబాబా శ్రీనివాస్, బాల్రాజ్ గౌడ్, వేదిందర్, శంకర్, రవీందర్ గౌడ్, సురేష్, కాశీరాం, సంతోష్, రతన్, గణేష్, సాయినాథ్, సురేందర్రావు, భుజంగం, సాయిరాం, ప్రతాపరెడ్డి, విట్టల్, గ్రామ ప్రజలు, యువకులు, చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



**- అనాడు బాండ్ పేపర్ పైన సంతకం పెట్టీ**

**- నేడు భూమి పూజ చేసి 3 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణం**

కడెం: కడెం మండలం గంగాపూర్ (దత్తోజీపేట) గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడుగడుగున ఖానాపూర్ నియోజకవర్గం అబివృద్ధి చేసి చూపిస్తా, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ అందిస్తాం, రాష్టంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అనేక సంక్షేమ పతకాలు అందిస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు మరియు ఆర్థికంగా మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్షం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీర యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్

విజన్ ఆంధ్ర బాల్కొండ టౌన్ ఫిబ్రవరి 19:మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యాన యోగ ఆశ్రమంలో 8వ రోజు గురువారం అధర్వవేద పారాయణ మహా యజ్ఞాన్ని నిర్వహించి శ్రీధరానంద భారతి స్వామి, వేద పునీతానంద భారతి స్వామి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో అత్యంత మహనీయుడైన రాజు. వీర యోధుడు. దూరదృష్టి గల పరిపాలకుడు. ఆయన స్థాపించిన మరాఠా సామ్రాజ్యం భారతదేశంలో స్వరాజ్య భావనకు బలమైన పునాది వేసింది. శివాజీ మహారాజ్ జీవితం ధైర్యం, ధర్మం, న్యాయం మరియు ప్రజాసేవకు ప్రతీకగా నిలిచింది. శివాజీ మహారాజ్ 1630లో మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించారు. ఆయన తండ్రి షహాజీ రాజే భోసలే, తల్లి జిజాబాయి. జిజాబాయి తన కుమారుడికి రామాయణం, మహాభారత కథల ద్వారా ధర్మబోధన, దేశభక్తి, వీరత్వాన్ని నేర్పింది. చిన్న వయసులోనే శివాజీ మహారాజ్ స్వరాజ్యం స్థాపించాలనే సంకల్పాన్ని కలిగారు. ఆ కాలంలో భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యం మరియు దక్కన్ సుల్తానుల పాలన ప్రజలపై భారంగా ఉండేది. అధిక పన్నులు, అణచివేత వల్ల సామాన్య ప్రజలు బాధపడేవారు. ఈ పరిస్థితులను గమనించిన శివాజీ మహారాజ్ ప్రజల స్వేచ్ఛ,స్వాభిమానం కోసం పోరాడాలని నిర్ణయించారు. ఆయన లక్ష్యం కేవలం రాజ్య విస్తరణ కాదు, ప్రజల సంక్షేమం మరియు న్యాయ పరిపాలన. శివాజీ మహారాజ్ ఒక అద్భుతమైన సైనిక వ్యూహకర్త. ఆయన "గణిమికావా" అనే గెరిల్లా యుద్ధ పద్ధతిని అమలు చేశారు. కొండలు, అడవులు, కోటలను సద్వినియోగం చేసుకుంటూ శత్రువులపై అకస్మాత్తుగా దాడులు చేయడం ఆయన ప్రత్యేకత. రాయగఢ్, ప్రతాపగఢ్, సింహగఢ్ వంటి అనేక కోటలను ఆయన నిర్మించి బలపరిచారు. అంతేకాకుండా, పశ్చిమ తీరాన్ని రక్షించడానికి భారతదేశంలో తొలిసారిగా బలమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేశారు. యోధుడిగా మాత్రమే కాకుండా, శివాజీ మహారాజ్ గొప్ప పరిపాలకుడు కూడా. ఆయన పరిపాలన ధర్మం, న్యాయం, ప్రజాహితంపై ఆధారపడింది. రైతులపై అధిక పన్నులు విధించకుండా, వారి శ్రమకు గౌరవం ఇచ్చారు. అధికారులను కఠినంగా నియంత్రించి అవినీతికి తావు లేకుండా చూశారు. స్త్రీల గౌరవాన్ని కాపాడటం ఆయన రాజధర్మంలో ముఖ్యమైన అంశం. శివాజీ మహారాజ్ మత సహనానికి గొప్ప ఉదాహరణ. హిందువైనప్పటికీ, అన్ని మతాల పట్ల సమాన గౌరవం చూపించారు. ముస్లింలను కూడా ఉన్నత పదవుల్లో నియమించారు. మసీదులు, ధార్మిక స్థలాలను రక్షించాలని తన సైన్యానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆయన పాలన మత ద్వేషంపై కాకుండా ధర్మం మరియు మానవత్వంపై ఆధారపడింది. 1674లో రాయగఢ్ కోటలో శివాజీ మహారాజ్‌కు ఘనంగా రాజ్యాభిషేకం జరిగింది. ఈ సంఘటన శతాబ్దాల విదేశీ పాలన తరువాత భారతదేశంలో స్వతంత్ర స్వరాజ్య స్థాపనకు చిహ్నంగా నిలిచింది. రాజుగా ఆయన తనను ప్రజల సేవకుడిగా భావించారు. 1680లో శివాజీ మహారాజ్ పరమపదించారు. అయినప్పటికీ, ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయి. స్వాభిమానం, స్వేచ్ఛ, న్యాయపాలన, ధైర్యం వంటి విలువలకు ఆయన జీవితం మార్గదర్శకం. ఛత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు. ఆయన ఒక యుగప్రవర్తకుడు. భారతదేశంలో స్వరాజ్య భావనను మేల్కొలిపిన మహానాయకుడు. ఆయన జీవితం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం. శివాజీ మహారాజ్ చూపిన మార్గం నేటి తరాలకూ శాశ్వత మార్గదర్శకంగా నిలుస్తుంది అని అన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పోచారం.



బాన్సువాడ ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర). చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో గురువారం పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవాల కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠదీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి సమక్షంలో శ్రీ హరి హర దేవి దేవతల ప్రతిష్ఠాపన మహోత్సవ సందర్భంగా జలాధివాసం కార్యక్రమం లో పాల్గొన్న పోచారం. మోస్రా మండల పరిధి లోని గోవూరు గ్రామం ప్రధాన రహదారి పై ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం గోవూర్ గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులు 50 లక్షల రూపాయల తో నూతనం గా నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్ ను తన చేతుల మీదు గా ప్రారంభించారు. వర్ని మండల పరిధి లోని తగిలేపల్లి గ్రామం లో హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి సమక్షం లో హనుమాన్ ఆలయ ప్రాంగణం లో నూతనం గా ఎస్ డి ఎఫ్ నిధులు 10 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన ఆశ్రమ భవనమును ప్రారంభించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల లో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు.

# పల్లకి సేవలో శ్రీ సాయి భక్తులు



విజన్ ఆంధ్ర బాల్కొండ టౌన్ ఫిబ్రవరి 19: వేల్పూర్ శివారులో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం భక్తుల భజనల మధ్య ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. నిజామాబాద్ కు చెందిన హేమలత ప్రభాకర్ దంపతులు, వేల్పూర్ కు చెందిన కావ్యశ్రీ సాయికృష్ణ, మాధవి ప్రకాష్, ఇరుపాజి నవిత నాగరాజ్ పుణ్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకై శక్తి వంచన లేకుండా కృషి సలుపుతామని అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సాయి సేవకులు, భజన కళాకారులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోలూర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

తానూర్, ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): మండలంలోని కోలూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,గ్రామ సర్పంచ్ బి.మాధవరావు శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, నాయకులు భూమ రెడ్డి, కార్యదర్శి తిరుపతి రెడ్డి, కారోబారి నర్సారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పోతన్న, వివోఏ ముత్యం, వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# బోటి తండా సర్పంచిగా బాదావత్ మంగీలాల్

- ఉప సర్పంచ్ గా బానోతు మంగి

కారేపల్లి,ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): బోటి తండా సర్పంచిగా బాదావత్ మంగీలాల్,ఉప సర్పంచ్ గా బానోత్ మంగిలను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆర్డర్ కాపీలను ఎంపీడీ మల్లెల రవీంద్ర ప్రసాద్ సర్పంచ్ ఉప సర్పంచ్లకు అందజేశారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బోటి తండా సర్పంచిగా తులసియా ఎంపిక కాగా అనారోగ్య కారణంతో ఆయన మృతి చెందారు.తులసియా మృతి చెందడంతో ఉప సర్పంచ్ గా ఉన్న మంగీలాల్ సర్పంచ్ గాను,ఆరవ వార్డు మెంబర్ బానోత్ మంగి ఉప సర్పంచ్ గాను అవకాశం దక్కింది.

# పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత

?తానూర్,ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): మండలంలోని ఝరి(బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదాన అభివృద్ధికి గ్రామ దాతలు పోతన్న యాదవ్, గౌడుగు నాగేష్ ఉదారంగా స్పందించారు, పాఠశాల ఆవరణలోని గుంతలను పూడ్చి చదును చేసేందుకు మొరం మట్టితో పాటు, ట్రాక్టర్ సాయాన్ని ఉచితంగా అందించారు,వీరి చొరవను గ్రామస్తులు ప్రశంసించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లాలయ్య కుటుంబానికి అండగా ఉంటాం



-- సర్పంచ్ మెదరి టోనీ

-- కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి

కారేపల్లి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): జూపల్లి లాలయ్య కుటుంబానికి అండగా ఉంటామని కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు అన్నారు. గురువారం లాలయ్య కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి దశదినకర్మలో భాగంగా ఇరువురు తలో రూ. 5వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలో సుపరిచితుడు అందరి మన్ననలు పొంది తోబుట్టువులా తిరిగే వ్యక్తి విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఆ కుటుంబ సభ్యులకు దేవుడు అన్నివేళలా అండగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరన చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే.

- యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తి తో జీవితంలో ఎదగాలి వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్: ఖానాపూర్ మండలం కేంద్రంలోని దిలావర్పూర్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేసిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. దిలావర్పూర్ గ్రామ హనుమాన్ యూత్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మాట్లాడుతూ పోరాట వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్, నేటి యువత ఆయనని స్ఫూర్తితో జీవితంలో ఎదగాలి, మనలో పోరాడే పటిమ ఉంటే ఎంతటి లక్ష్యం ఆయన గెలవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల మల్లేష్, ఉప సర్పంచ్ ఒరుగంటి రాజేశ్వర్, వ్యక్త ముత్యం, అధ్యక్షులు హరి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ ఆదర్శ కళాశాలలో వీడ్కోలు సంబరాలు

-ముఖ్యఅతిథిగా హాజరైన బాల్కొండ ఎస్సై శైలేందర్

లివిజన్ ఆంధ్ర బాల్కొండ టౌన్ ఫిబ్రవరి 19లి: విజయమే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష సాధన కొరకు ప్రయత్నించాలని బాల్కొండ ఎస్సై శైలేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరియు విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తాను కూడా చాలా వెనుకబడిన ప్రాంతం నుంచి చాలా కష్టపడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టానన్నారు. విద్యార్థులు జీవితంలో మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష సాధనకు కృషిచేసి ఉన్నత స్థానంలో ఉండాలని ఆశాభావ వ్యక్తం చేశారు. ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ.... విద్యార్థులు



వారి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకున్నప్పుడే గురువులకు అత్యంత ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ ఎస్సై శైలేందర్ ని శాలువాతో సత్కరించారు. తదనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు, ఆటలు, పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ గణేష్, పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ.!

- ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.
- నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్.
- నందిగామలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు.
- 550 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నుల పంపిణీ.
- ఆహ్లాదకరంగా శివాజీ మహారాజ్ శోభయాత్ర.
- శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు సన్నద్దపడుతున్న యూత్ సభ్యులు.
- శివాజీ యూత్ సబ్యులకు నాయకుల అభినందన వెల్లువ.
- హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘ నాయకులు,గ్రామ యువత.





నందిగామ:ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర న్యూస్): తన మతాన్ని కాపాడుకుంటూ,పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు,హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ అని,ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో శివాజీ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్యాతిధులుగా హాజరై స్థానిక పాలకమండలి,శివాజీ యూత్ సభ్యులతో కలిసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఉపొంగిన అభిమానం మధ్య ఆహ్లాదకరంగా శివాజీ మహారాజ్ శోభయాత్ర నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల 550 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను,పెన్నులను వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు.శివాజీ మహారాజ్ గొప్ప దేశభక్తుడని,హిందు సామ్రాజ్య స్థాపకుడు గొప్ప పరిపాలన దక్షుడన్నారు.జిజియా భాయి తన తల్లి ఉగ్గుపాలతో నురుపోసిన రామాయణం, మహాభారతం చదువు కొని ధర్మరక్షకుడుగా చిన్న వయసులో మొఘల్స్ ను ఎదిరించి హిందూ సమాజాన్ని స్థాపించారని అన్నారు. యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని దేశ ధర్మ రక్షణ కోసం కృషి చేయాలని అన్నారు.పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు ఛత్రపతి శివాజీ అన్నారు. భారత చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన యోధుడు,రణనీతి నిపుణుడు, న్యాయవంతమైన పరిపాలకుడని,ఆయన జీవితం ధైర్యం,త్యాగం,స్వాతంత్ర్య ఆకాంక్షలకు ప్రతీక అని కొనియాడారు. బానిసత్వాన్ని భరించేది లేదని జరి గీసి పోరాడిన మరాఠ యోధుడు ఛత్రపతి అని, చిన్న వయసులోనే స్వరాజ్య స్వప్నాన్ని సహకారం చేసిన మహావీరుడు చత్రపతి అన్నారు.శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకుని వారి స్ఫూర్తితో సమాజంలో ధైర్యం,స్వాభిమానం,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. హైందవ సామ్రాజ్య స్థాపన కోసం కత్తి పత్తి యుద్ధం చేసిన ఛత్రపతి శివాజీలా మనం యుద్ధం చేయాల్సిన అవసరం లేదని ఆయన ఆశయాలను మనం కొనసాగిస్తూ ముందుకు సాగుదామని అన్నారు.ప్రతి ఒక్కరిలో హైందవ చైతన్యం రావాలని అన్నారు. అదేవిధంగా యువత ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని,చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఎంఈఓ శ్రీనివాస్,ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్,దార సురేష్, శివగళ్ల ప్రవీణ్,శివగళ్ల సురేష్,బొమ్మగల నర్సింలు,టైలర్ కృష్ణ,కిట్టు,లింగం నాయక్, శివాజీ యూత్ అధ్యక్షుడు చించేటి శివకుమార్ గౌడ్,ఉపాధ్యక్షులు పాశం వెంకటేష్ గౌడ్,కోశాధికారి సంతోష్ గుప్త,గౌరవ అధ్యక్షులు రమేష్ రెడ్డి,బొర్రా ఆంజనేయులు అగ్గి సురేష్ గౌడ్,సారా రవికుమార్ గౌడ్, ఉప్పు చంద్రశేఖర్ రెడ్డి,యూత్ సభ్యులు శ్రీహరి గౌడ్,చంద్రశేఖర్,వెంకటేష్ యాదవ్, యాదయ్య,బుర్ర రమేష్ గౌడ్,యాదయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నయ్య,నాయకులు చించేటి కృష్ణ గౌడ్,కృష్ణ యాదవ్,బాలరాజ్, వబ్బతి కర్ణాకర్,అంతయ్య,రాము గ్రామంలోని యువజన సంఘ సభ్యులు, యువకులు తదితరులు భారీ ఎత్తున హాజరయ్యారు.

# నిర్మల్ ముట్టడికి ఆదివాసీ, దళిత సంఘాల పిలుపు

**- 21లోపు సర్పంచ్ అర్జున్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్**

నిర్మల్ టౌన్ :ఫిబ్రవరి 19:విజన్ ఆంధ్ర: నిర్మల్ జిల్లా బోరిగాం సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ (అర్జున్) రెడ్డిని ఈ నెల 21వ తేదీలోపు అరెస్ట్ చేయకుంటే, అంబేద్కర్ సంఘం మరియు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నేతలు హెచ్చరించారు. ఆదివాసీ మహిళపై దాడి చేసిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్ మండిపడ్డారు. లక్ష్మణ్‌చాందకు చెందిన అర్జున్ రెడ్డిపై ఇప్పటికే లక్ష్మణ్‌చాంద పోలీస్ స్టేషన్‌లో FIR No. 182/2025 కింద బీఎన్ఎస్ మరియు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వంటి కఠినమైన సెక్షన్లతో కేసు నమోదైంది. అయినప్పటికీ, హైకోర్టులో కేసు ఉందన్న సాకుతో పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు పంపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, కేసును నీరుగారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో పాటు, నిర్మల్ డీఎస్పీ కార్యాలయంపై దాడి చేసి నిందితుడిని తప్పించేందుకు ప్రయత్నించిన ఘటనపై కూడా నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో FIR నీ.శీ. 29/2026 కింద అదనపు కేసులు నమోదయ్యాయి. ఇన్ని తీవ్రమైన నేరాలకు పాల్పడిన వ్యక్తిని ఇప్పటికీ అరెస్ట్ చేయకపోవడం వల్ల పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు నెలకొంటున్నాయని గోడం గణేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తక్షణమే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు బాధితులకు న్యాయం చేయడంలో వెనుకాడుతున్నారని సంఘాల నేతలు తీవ్రంగా ఆరోపించారు. ఒక ఆదివాసీ మహిళపై దాడి జరిగి నెలలు గడుస్తున్నా, నిందితుడు బాహాటంగా తిరుగుతుండటం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని నిరూపించాల్సిన బాధ్యత హోం శాఖపై ఉందని, తక్షణమే అర్జున్ రెడ్డిని రిమాండ్‌కు తరలించకపోతే నిర్మల్ జిల్లా సరిహద్దులను దిగ్బంధించి తమ నిరసన సెగను ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకపోడ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ లింగన్న, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు శాకి లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా నాయకులు మంద మల్లేష్, సూరప్ సాయన్న, భీమన్న మరియు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2.50 లక్షల ఎల్ ఓ సి అందజేత

విజన్ ఆంధ్ర బాల్కొండ టౌన్ ఫిబ్రవరి 19వ: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామానికి చెందిన మాగాని రాములు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరగా అతని చికిత్స కోసం 2.50 లక్షల ఎల్ ఓ సి, ఈ రోజు వేల్పూర్ ని నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి...



బోధన్, ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర) : బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి,ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ముఖ్య అతిధులుగా పిట్ల కృష్ణ మహారాజ్, జిల్లా దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రసాద్ పటేల్, మహారాష్ట్ర భజరంగ్ దల్ ఉపాధ్యక్షులు గజానన్ పటేల్, ప్రముఖ వక్త జిల్లా ధర్మ జాగరణ-టోలి ఉమేష్ దాండేగావ్ కార్ విచ్చేశారు. చిన్న మావంది గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, యువకులు ఏకమై గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జ్యోతి శంకర్, పెద్దలు ప్రకాష్ పటేల్, నానా పటేల్, శ్రీనివాస్, గంగాధర్, బాబు, జనని యూత్ సభ్యులు అశోక్, బాలు, రాము, సతీష్, మహేష్, శివ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు

మర్కుక్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల లో భాగంగా గురువారం రథోత్సవం, చక్ర తీర్థం,పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి,ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు గోలి నరేందర్, రోజా శ్రీనివాస్, మాట్లాడుతూ అందరికీ శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని, పురాతన ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసమని, బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఆలయ పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని ఇందుకు దాతలు ముందుకు వచ్చారని ఇంకా విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ, సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



పురోహితులు ఆలయ ధర్మకర్త వెంకట నరసింహ శర్మ, మాజీ సర్పంచ్ రాములు గౌడ్,సృజన్ శర్మ, తమ్మలి వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, గుడాల అశోక్, మహిపాల్ రెడ్డి, కుమార్, యాదవరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఐదుగురు విద్యార్థుల ఎంపిక



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 19,విజన్ ఆంధ్ర : జెడ్పీహెచ్ఎస్ కొండపాక బాయ్స్ పాఠశాల నుండి సీఎం కప్ 2025 26 బాలుర బాక్సింగ్ రాష్ట్రస్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. శ్రావణ్, కుమార్, పవన్, మురళీకృష్ణ, రాకేష్, శివ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలు మహబూబ్ నగర్ స్టేడియంలో ఈనెల 20 నుండి 23 వరకు నిర్వహించబడతాయని అన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ జూనియర్స్ బాలుర కోకో పోటీలు నల్గొండ స్టేడియంలో నిర్వహించబడతాయని, ఈ పోటీలకు మహేష్ ఎంపికయ్యాడన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ నర్రా భాస్కర్ రెడ్డి, సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ భూలక్ష్మి రమేష్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# పదో తరగతి విద్యార్థుల మార్కుల పరిశీలన



నిర్మల్ జిల్లా:ముధోల్:19ఫిబ్రవరి(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వార్షిక ఇంటర్నల్ మా ర్కుల వెరిఫికేషన్ ను జిల్లా వెరిఫి కేషన్ అధికారి నల్ల మల్లన్న ఆధ్వ ర్యంలో చిన్నన్న, ధనంజయ్ లు పరిశీలించారు.విద్యార్థుల రికార్డు లను తప్పులు లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. రి కార్డులు సక్రమంగా ఉంటేనే మా ర్కులు వస్తాయని ప్రతి విద్యార్థి కూడాగమనించాలన్నారు.రికార్డులు తప్పు లేకుండా చూసే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని తెలి పారు. దీంతో ఇంటర్నల్ మార్కుల పైన సంతృప్తి చేసి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని పరిశీలించిన గ్రామపంచాయతీ సర్పంచ్



విజన్ ఆంధ్ర బాల్కొండ టౌన్ ఫిబ్రవరి 19: బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలో సర్పంచ్ వార్డ్ సభ్యులు వేసవికాలంలో నీటి సమస్య రాకుండా ఇంటింట తిరిగి నీళ్లు వృధా చేయవద్దని ప్రజలకు వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

# కైసర్ నగర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం

- అధికారుల పరిశీలనతో కీలక మలుపు

- ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్ బృందం స్థల తనిఖీ; "ఇది ప్రభుత్వ భూమేనని" స్పష్టం

- చట్టరీత్యా చర్యలకు సంకేతం, తొలగింపులపై కాలనీవాసుల్లో ఉత్కంఠ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం గురువారం కీలక మలుపు తిరిగింది. డబుల్ బెడ్‌రూమ్ గృహాల సముదాయానికి ఆనుకుని పాఠశాల, బస్తీ దవాఖాన, కమిటీ హాల్ నిర్మాణాల కోసం కేటాయించిన భూమిలో అనధికార నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ, పట్టణ పరిపాలన, హౌసింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా స్థలానికి చేరుకుని ప్రత్యక్షంగా పరిశీలించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో, సంబంధిత ఆర్ఐ, గాజులరామారం డిప్యూటీ కమిషనర్‌తో పాటు కలెక్టర్ కార్యాలయం నుంచి హౌసింగ్ సొసైటీ అధికారులు స్థల పరిమితులు, పత్రాలను పరిశీలించారు. స్థానిక నివాసితులతో మాట్లాడి వారి అభ్యంతరాలను విన్నారు. అనంతరం ప్రాథమిక పరిశీలనలో ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదేనని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం."ప్రభుత్వ భూమిపై ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ మా బాధ్యత" అని అధికారులు వెల్లడించారు. అవసరమైతే కబ్జా నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు ప్రారంభిస్తామని సంకేతాలు ఇచ్చారు.డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నేపథ్యం గత ప్రభుత్వ కాలంలో దాదాపు నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ భూమిలో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో ఏడు బ్లాకులుగా డబుల్ బెడ్‌రూమ్ గృహాలు నిర్మించారు. సుమారు 756 కుటుంబాలకు గృహాలు కేటాయించగా, ప్రస్తుతం దాదాపు 750 కుటుంబాలు అక్కడ నివసిస్తున్నాయి. మిగిలిన భూమిని ప్రాథమిక పాఠశాల, బస్తీ దవాఖాన, కమిటీ హాల్ నిర్మాణాల కోసం కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే గృహాల నిర్మాణ దశలోనే ఆ కేటాయించిన స్థలంలో కొంత భాగాన్ని కొందరు ఆక్రమించి నిర్మాణాలు ప్రారంభించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇటీవల అదే స్థలానికి ఆనుకుని మరిన్ని నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేయడంతో డబుల్ బెడ్‌రూమ్ వాసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా, పోలీసులు శాంతిభద్రతల దృష్ట్యా చట్టబద్ధ మార్గంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు.

"మా పిల్లల భవిష్యత్తు కోసం పోరాటం"

"750కు పైగా కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. మా పిల్లలకు పాఠశాల, పెద్దలకు దవాఖాన, సామూహిక కార్యక్రమాలకు కమిటీ హాల్ అవసరం అన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిని అదే ప్రయోజనాల కోసం వినియోగించాలి" అని కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు. అధికారుల పరిశీలనతో ఆశలు పెరిగినా, కేవలం మాటలకే పరిమితమవుతారా? లేక నిజంగా కబ్జా నిర్మాణాలను తొలగిస్తారా? అన్న ఉత్కంఠ స్థానిక వాసుల్లో నెలకొంది. ప్రస్తుతం పరిస్థితి శాంతియుతంగానే ఉన్నప్పటికీ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి శాఖలు త్వరితగతిన స్పష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల చిత్తశుద్ధి ఎంతవరకు కార్యరూపం దాలుస్తుందో చూడాల్సి ఉంది.

# పశువుల గర్భకోశ వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ...

చిలుకూరు ఫిబ్రవరి 19,:( విజన్ ఆంధ్ర ): చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం పశువులకు గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి మండవ జయమ్మ వెంకటేశ్వర్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మండవ జయమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరూ ఇలాంటి పశువుల ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని పశువులు జబ్బుల బారిన పడకుండా కాపాడు కోని అధికంగా పాల దిగుబడి వచ్చేలా చూసుకోని పాలు దిగుబడి ద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు, మండల పశువైద్యాధికారి డాక్టర్ కే వీరారెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా సుమారు 40 పశువులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసామన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధ్ర లింగస్వామి పశు వైద్య ఉపకేంద్ర సిబ్బంది శ్రీమతి నీరజ, సూపర్వైజర్ సైదులు గోపాలమిత్రాలు నరేష్ అశోక్ వెంకటేష్,రామకృష్ణ, రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు..

# కడెం గంగాపూర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కడెం: కడెం మండలంలోని గంగాపూర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. తెప్ప పై వెళ్లి పనులను పరిశీలించారు. త్వరితగతిన, నాణ్యతతో, పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ గ్రామానికి రోడ్లు బ్రిడ్జిలు ప్రజల సౌకర్యకార్థం వేస్తున్నాం అని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆయన వెంట స్థానికులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కాగజ్ నగర్ ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో గల ఆరె సంఘం భవనం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి నీ పురస్కరించుకొని గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎల్ములే తులసిరాం చేతుల మీదుగా కాషాయం ధ్వజం ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం మండలం ఆయా గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, అన్ని సామాజిక వర్గాల ప్రముఖులు, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నరులే వానా పటేల్, భారతీయ మరాఠా మహా సంఘ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎల్ములే దత్తు పటేల్, వసంత్ రావ్ పటేల్, రాదే శ్యామ్, మనోహర్, దామోదర్, విలాస్, సర్పంచ్ లు బడగే సంతోష్, ఎలేకార్ సంతోష్, భారత్ , రాజేందర్ గౌడ్ , దుర్గం జానకిరాం,మిథున్ కవిరాజు పాల్గొన్నారు. ముంజం పల్లి లో విగ్రహ ఆవిష్కరణ బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామం లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరయ్యారు. కాగజ్ నగర్ లో ఆరె సంఘం,హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణం లోని బాలాజీ నగర్ లో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. 396 వ జన్మదినము సందర్భంగా కాగజ్ నగర్ ఆరె సంక్షేమ సంఘం మరియు హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షనే ధ్యేయంగా స్వరాజ్య స్థాపన చేసిన గొప్ప యోధునిగా కొనియాడారు. ఈ కార్యక్రమాలలో హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ జయంతి ఘనంగా నిర్వహణ

తుంగతుర్తి ఫిబ్రవరి19( విజన్ ఆంధ్ర ): తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. శివాజీ ఆశయాలు యువతకు మార్గదర్శకం ఈ సందర్భంగా సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న మాట్లాడుతూ, దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్వరాజ్య స్థాపన కోసం శివాజీ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ ఉపసర్పంచ్ అన్నబోయిన శ్రీకాంత్, నాలి మురళి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండా సాయి తదితర గ్రామ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ కు 'బెస్ట్ మేనేజర్' అవార్డు

తానూర్, ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని డిసిసి బ్యాంక్ తానూర్ శాఖ మేనేజర్ శ్రీకాంత్ పాటిల్ 'బెస్ట్ మేనేజర్' అవార్డును అందుకున్నారు, ఆయన నాయకత్వంలో శాఖ 100 కోట్ల వ్యాపార మైలురాయిని అధిగమించడమే కాకుండా, గోల్డ్ లోన్ విభాగంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది, ఈ అద్భుత ప్రగతికి గుర్తింపుగా బ్యాంక్ ఉన్నతాధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు, ఖాతాదారుల నమ్మకం, సిబ్బంది కృషి వల్లే ఇది సాధ్యమైందని పాటిల్ హర్షం వ్యక్తం చేశారు.

# 10 లక్షలతో మహిళ సంఘం వివో భవన నిర్మాణానికి భూమి పూజ

కడెం: మండలంలోని మహిళ సంఘం వివో భవన నిర్మాణ భూమి పూజ చేసిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ప్రభుత్వం మహిళలకు అన్నీ విధాలుగా ఆర్థికంగా బలపరుస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు వడ్డీ లేని రుణాలు, మహిళ శక్తి క్యాంటీన్ల, ఇలా అనేక కార్యక్రమాలు మహిళా సంఘాల కోసం ప్రజా ప్రభుత్వం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు అజరామరమైన శివాజీ మహారాజ్ ఆదర్శం..

చేవెళ్ల,ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): భారత చరిత్రలో స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని దామరగిద్ద మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్త అన్నారు. గురువారం శివాజీ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పరిధి దామరగిద్ద గేట్ సమీపంలో శివాజీ యూత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దామరగిద్ద, రామన్నగూడ మాజీ సర్పంచ్ లు హాజరై యువతతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి జయ నినాదాలు చేస్తూ వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో అసామాన్య వీరుడిగా నిలిచారని తెలిపారు. సామ్రాజ్య నిర్మాణంలో ఆయన చూపిన వ్యూహాత్మక దృష్టి, శత్రువులను ఎదుర్కొన్న ధైర్యసాహసాలు తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల భద్రత, పరిపాలనా పారదర్శకత, సామాన్యుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని వివరించారు. మహిళల గౌరవాన్ని కాపాడటంలో ఆయన పాటించిన విలువలు నేటి సమాజానికి కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా అత్యధికంగా ప్రతిష్ఠించబడిన విగ్రహాలు కలిగిన మహారాజుగా శివాజీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని, ఆయన చరిత్ర యువతలో దేశభక్తిని పెంపొందిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. సమాజంలో ఐక్యత, ధైర్యం, స్వాభిమానం పెంపొందించే భావజాలాన్ని ప్రజలు కొనసాగించాలని, యువత ఛత్రపతిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేగరి అనిల్, మాచన్‌పల్లి రామస్వామి, ఏర్పుల మల్లేష్, ప్రభాకర్, పోతురాజు మల్లేష్, తెలుగు అంజయ్య, చల్ల మహేష్ వెంకటేష్, మంగలి అంజయ్య, వెంకటేష్, చిలుకూరి విజయ్, మన్నెగూడెం శ్రీశైలం, తదితర నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ బాధితుల చెక్కులు ఇతరులు విడ్రా....

**- విజిలెన్స్ అధికారుల ఫోన్తో మండలంలో అనేక అవినీతి అక్రమాలు బట్టబయలు...**

**- గద్దపాక సి ఏ లక్ష్మి మాయాజాలం...**

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్...**

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడలేని విధంగా మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, క్యాంపు కార్యాలయం లో గత ప్రభుత్వంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల దగ్ధం. మండలంలో సీఎంఆర్ఎఫ్ బాధితుల చెక్కులు గ్రామ సీఏ అండ దండలతో అమాయక వ్యక్తులచే విడ్రా చేసుకొని బాధితులకు తీరని అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, గద్దపాక మాజీ సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి లు ఆరోపించారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శంకరపట్నం మండలంలో ఆ పార్టీ మండల స్థాయి నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరయ్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ బాధితులకు మంజూరైన చెక్కులను తమ వద్ద ఉంచుకొని, గద్దపాక గ్రామానికి చెందిన ఐకేపీ మహిళా సంఘం సీఏ లక్ష్మి మాయాజాలంతో గ్రామానికి చెందిన అమాయకురాలైన మునిగంటి విజయలక్ష్మి అనే ఓ మహిళకు ఎం విజయలక్ష్మి పేరు మీద మంజూరైన 21 వేయి 500 రూపాయల చెక్కును, మునిగంటి విజయలక్ష్మి ఖాతాలో మొలంగూర్



ఇండియన్ బ్యాంక్ లో జమచేసి, సి ఏ లక్ష్మి బ్యాంకు లో మునిగంటి విజయలక్ష్మి కి సీఎంఆర్ఎఫ్ చెక్ డబ్బులు జమ కావడంతో విజయలక్ష్మి ఖాతా నుండి ఆమె కుమారుడైన విజయ్ కుమార్ ఖాతాలోకి జమ చేసుకొని, గ్రామ సి ఎ లక్ష్మి ఫోన్  పే కొట్టించుకున్న ఘటన విజిలెన్స్ అధికారుల ఫోన్తో బయటపడిందని,  ఇటీవల మానకొండూరు నియోజకవర్గ వ్యాప్తంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు అవినీతి జరుగుతున్నాయని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రసమయి బాలకిషన్,  విలేకరుల సమావేశం నిర్వహించి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రెస్ మీట్ లో వెల్లడించగా, రాష్ట్ర విజిలెన్స్ అధికారులు స్పందించి, నియోజకవర్గ వ్యాప్తంగా సిఎంఆర్ఎఫ్  చెక్కుల విడ్రా పై విజిలెన్స్ దర్యాప్తులో భాగంగా మండలంలో, సీఎంఆర్ఎఫ్ చెక్కులు బిడ్డ చేసుకున్న బాధితులకు సెల్ఫోన్ చేసి, పూర్తి వివరాలను కోరగా, అమాయకురాలైన మునిగంటి విజయలక్ష్మి విజిలెన్స్ అధికారుల ఫోన్ సమాచారాన్ని తన కొడుకు విజయ్ కుమార్ కు సమాచారం అందించి అయోమయానికి గురైందని, దీనికి తోడు రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కూడా విచారణ కొనసాగుతుండడంతో పోలీస్ విచారణలో భాగంగా కేశవపట్నం పోలీసులు మునిగంటి విజయలక్ష్మిని కేశపట్నం పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం పిలిపించడంతో, తన కొడుకు విజయ్ కుమార్ అసలు విషయాన్ని పోలీసుల ముందు,  ప్రెస్ మీట్ లో వెల్లడించినట్లు పేర్కొన్నారు. శంకరపట్నం మండల వ్యాప్తంగా జరుగుతున్న సీఎంఆర్ఎఫ్ చెక్కుల అవినీతిపై, అధికారులు స్పందించాలని, గత కొన్ని నెలల క్రితం కరీంపేట గ్రామానికి కేతిరి శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి పేరున గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కన్నాపూర్ గ్రామానికి చెందిన కాటం శ్రీనివాసరెడ్డికి, చెక్కును మండల స్థాయి నాయకులు అందజేసి, కే శ్రీనివాసరెడ్డి అని ఉండగా కాటం శ్రీనివాస్ రెడ్డి చే సీఎంఆర్ఎఫ్ చెక్ నిధిని విడుదల చేసుకోవడంతో, పత్రికల్లో వార్తలు రావడంతో కేశవపట్నం పోలీసులు కేసు కూడ నమోదు చేసినట్లు గుర్తు చేశారు. మండలంలో అనేక గ్రామాల్లో  కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల స్థాయి నాయకులు, గ్రామాల్లోని కొంతమందిని మంచిగా చేసుకొని, సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు అందకుండ ఎంఆర్ఎఫ్ చెక్కు నిధి, డబ్బులు బాధితులకు చెందకుండ కాంగ్రెస్ పార్టీ నాయకులే, డ్రా చేసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడి, ఆర్థికంగా అమాయకులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇంటి పేరుతో లేకుండా ఇంగ్లీష్ మొదటి  అక్షరంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడంతో బ్యాంకులలో వేసుకొని, విడిపించుకుని ఆర్థికంగా పేద ప్రజలను దోచుకుంటున్నారని, ఆవేదన చేశారు అలాగే, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో, గత ప్రభుత్వంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల దహనం చేసిన ఘటనపై, శంకరపట్నం మండలంలో సీఎంఆర్ చెక్కులు బాధితులకు చెందకుండ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి, గ్రామ శాఖ అధ్యక్షులు, వారికి సహకరిస్తున్న, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, గద్దపాక గ్రామ సిఏ లక్ష్మి మాయాజాలం చేసి, అమాయకురాలైన విజయలక్ష్మిని  మోసం చేసిన ఘటనపై ఉన్నతాధికారులు, విజిలెన్స్ , పోలీస్ అధికారులు స్పందించి, విచారణ చేపట్టి చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకొని ,బాధితులకు న్యాయం చేయాలని కోరారు. నిర్లక్ష్యం చేస్తే బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు కొయ్యడ పరుశురాములు, పూదరి రాజు, నిలవేణి మహేష్, మాజీ సర్పంచులు మోరె అనూష శ్రీనివాస్, కల్వకుంట్ల రంజిత్ రావు , గుర్రాల తిరుపతిరెడ్డి,  మాజీ ఎంపీటీసీలు భూమ సంపత్ వావిలాల రాజు, బిఆర్ఎస్ నాయకులు నాంపల్లి శంకరయ్య, మేకల కుమార్, శ్రీనివాస్, పార్థసారథి, సతీష్ రెడ్డి సతీష్ రెడ్డి, నాగిరెడ్డి, అలీమోద్దీన్, ప్రవీణ్, వివిధ గ్రామాల, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రబింద్ర పాఠశాలలో శివాజీ మహారాజ్ జయంతి

ముధోల్, ఫిబ్రవరి19. విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర పాఠశాలలో గురువారం యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా  పాఠశాలలో విద్యార్థులు ఛత్రపతి శివాజీ మహారాజ్, జీజమాత వేషధారణలో వచ్చి భక్తిని చాటారు. అనంతరం మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రథంపై సవారి చేసి నిజమైన భక్తిని చాటుతూ సందడి చేశారు. విద్యార్థులు శివాజీ




మహారాజ్ మన దేశ స్త్రీలనే కాకుండా సమాజంలోని అనేక రకాల స్త్రీలను రక్షించారని విద్యార్థులు ఉపన్యాసంలో పేర్కొన్నారు. మహారాజ్ జీవిత చరిత్ర ను ఉపన్యాసంలో వివరించారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్  శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి జరుపుకుంటారని తెలిపారు. పరమత సహనం కలిగిన గొప్ప పాలనాధ్యక్షుడని తెలిపారు. శివాజీ మహారాజ్ చేసినటువంటి సేవలను కొనియాడారు. స్త్రీల పట్ల గౌరవము వారిని రక్షించిన తీరు విద్యార్థులకు వివరించారు. సమాజంలో పక్కా హిందుత్వ వాదిగా ఉంటూ దేశ రక్షణ కోసం అనేక రకాలుగా సేవలు అందించినటువంటి మహావీరుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మీ నమ్మకం, సంకల్పం మరియు అభిరుచితో బలమైన శత్రువులను ఓడించవచ్చు అని శివాజీ మహారాజ్ అందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రబింద్ర పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్. ఇంచార్జ్ గంగాధర్ వైస్  ప్రిన్సిపాల్ ప్రతాప్. వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బహుజన చక్రవర్తి శివాజీ చరిత్ర వక్రీకరణ ఆపాలి

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 19: (విజన్ ఆంధ్ర); బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్టలోని సిపిఐ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, శివాజీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఖండించారు. శివాజీ కాలంలో అనేక రాజులు ఉన్నప్పటికీ ప్రజాకర్షక పాలన, సంక్షేమ దృక్పథం కారణంగా ఆయనకు దేశవ్యాప్తంగా గౌరవం లభించిందన్నారు. శివాజీని ఒకే మతానికి ప్రతీకగా చూపించడం ద్వారా అసలు చరిత్రను మరుగునపరుస్తున్నారని విమర్శించారు. శివాజీ తన సైన్యంలో అన్ని మతాల వారికీ అవకాశమిస్తూ మతసామరస్యాన్ని కాపాడిన నాయకుడని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి భూమిలేని వారికి భూములు పంచడం, పన్నుల విషయంలో సడలింపులు ఇవ్వడం వంటి చర్యలు చేపట్టారని చెప్పారు. మహిళల రక్షణ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేశారని గుర్తుచేశారు. యువత శివాజీ చరిత్రను లోతుగా అధ్యయనం చేసి విద్వేష రాజకీయాలకు లోనుకాకుండా సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఏసురత్నం, బత్తుల సిద్దేశ్వర్, హరినాథ్ రావు, రాములు, ప్రవీణ్, బాబు, వెంకటేష్, శ్రీనివాస్, సహదేవరెడ్డి, సంజీవ్, చారి, చంద్రయ్య, నర్సింహ, కుమారస్వామి, నరసయ్య, ఇమామ్, దస్తగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల పాపన్నపేటలో ఘనంగా వీడ్కోలు సమావేశం

పాపన్నపేట, ఫిబ్రవరి 19, విజన్ ఆంధ్ర;  ప్రభుత్వ జూనియర్ కళాశాల పాపన్నపేట లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడు తరగతులు మారే కొద్ది విడిపోవడం సహజంగా జరుగుతాయి కానీ బాధపడకుండా కష్టపడుతూ పై చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడే మనము చదువుకున్న కళాశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులు  అధ్యాపకులకు నిజమైన ఆనందం అని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థుల కోలాటాలతో పాటు సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# నోట్ల కట్టల కోసం గుట్టలు మాయం

తెలకపల్లి, ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర) కొంతమంది స్వార్థపరులు డబ్బు సంపాదన లక్ష్యంగా గుట్టల మొరం మట్టిని తరలిస్తూ గుట్టలను మాయం చేస్తున్నారు మండలంలోని నడిగడ్డ రామగిరి, గోలగుండం, లక్నారం పరిధిలోని గుట్టలను నిరంతరం భారీ యంత్రాలతో తొవ్వుతూ ట్రిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు మొరం మట్టిని తరలించి అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు గుట్టల మొరాన్ని వెంచర్లు మిల్లులు భవనాలు తదితర నిర్మాణాలకు అక్రమంగా మొరాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే లేడని ఆరోపిస్తున్నారు గుట్టలలో నివాసం ఉంటున్న వన్యప్రాణులు పక్షులు చల్లా చదరం అవుతున్నాయని బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నడిగడ్డ,రామగిరి,గోలగుండం,లక్నారం గుట్టలను పరి రక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక మాఫియా దెబ్బకు ధ్వంసం అవుతున్న రోడ్లు

తెలకపల్లి, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) ఇసుక మాఫియా దెబ్బకు గ్రామాల పరిధిలో బీటీ రోడ్లు సైతం దెబ్బతింటున్నాయి తెలకపల్లి మండలం నుండి ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి దుందుభి వాగు వరకు వివిధ రోడ్లు ధ్వంసం అవుతున్నా పట్టించుకునే నాధుడే లేడని ఆరోపిస్తున్నారు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్లు నిరంతరం ఇసుక ట్రిప్పర్లు తిరుగుతుండడంతో రోడ్లు శిథిలం అవుతున్నాయి మరోవైపు ఇసుక అక్రమ రవాణాపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దాసర్లపల్లి సర్పంచి ఉపసర్పంచి ఇటీవల గ్రామంలో జరిగే అక్రమ ఇసుక రవాణా నిలిపివేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించినా యధావిధిగా ఇసుక రవాణా కొనసాగుతుంది ఇసుక తరలింపులో కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందుతూ వారి మధ్య సమన్వయం లోపించి ఒకరికొకరు ఘర్షణలకు దిగుతున్నారని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి వెంటనే దాసర్లపల్లి లో ఇసుక దందాను వెంటనే నిలిపివేయాలని రోడ్లను సైతం కాపాడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ముధోల్ లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

### - శోభయాత్రలో అశ్వాల నృత్యాలు, డీజే సౌండ్లు

ముధోల్:ఫిబ్రవరి 19:విజన్ ఆంధ్ర. ధోల్ ముధోల్: మండల కేంద్రమైన ముధోల్ లో గురువారం అరే మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి మహా రాజ్ 396వ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు. ముందు గా ఆరే మరాఠా ల సంఘభవనంలో చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూజ లు నిర్వహించి నివాళులర్పించారు. దీంతో మండల కేం ద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను డీజే పా టలపై యువకులు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. శోభాయాత్రలో అశ్వాల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ.. హిందూ స్వ రాజ్యం కోసం పోరాడిన సాహస వీరుడని కొనియాడారు. ఆయనకు ధర్మంపట్ల ఉన్న నిబద్ధత నేటి యువ కులు ఆదర్శం గా తీసుకోవాలని కోరా రు. శోభయత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండాముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సీస్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మరాఠా సంఘ



నాయకులు, హిందూ వాహిని, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ఆరోగ్య లక్ష్మీ కమిటీలు

### -ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని.

అనంతగిరి, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గల 1వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో నూతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఏర్పాటు చేశారు.సర్పంచ్ భానోత్ వేణు చైర్మన్ గా,11 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రజిని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సర్పంచులకు కీలక బాధ్యతలను అప్పగించిందని అన్నారు.ప్రభుత్వం నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న సరకులు ప్రతినెలా వచ్చేలా సర్పంచ్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ పర్యవేక్షించడంతోపాటు,ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తారన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు,బాలింతలకు అందించే భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ,పిల్లలు,గర్భిణులతో పాటు కేంద్రాలకు వచ్చే వారికి ప్రతి నెల ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహ కార్యక్రమాలు నిర్వహించడం కమిటీ బాధ్యతని తెలియజేశారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెలా రూ.లక్షల విలువైన బాలామృతం,బియ్యం,కందిపప్పు,పాలు,గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను లబ్ధిదారులకు అందేలా కమిటీ చూసుకోవాలని సూచించారు.అదేవిధంగా సర్పంచ్ వేణు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని,బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు.అనంతరం సర్పంచ్,సూపర్వైజర్,కార్యదర్శి తోపాటు నూతన కమిటీనీ అంగన్వాడి టీచర్ గంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానపాధ్యాయులు మోతీలాల్,ఉపాధ్యాయురాలు శ్రీదేవి,ఆశలు,బాలింతలు,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ఆవిష్కరణ

మల్యాల. ఫిబ్రవరి 19( విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్ సి) 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు.

?ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి. ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్. మరియు వార్డు సభ్యులు పంజాల రమేష్, బలే శ్రీనివాస్ , స్థానిక ప్రజాప్రతినిధులు బుర్ర అంజయ్య. గుర్రం మల్లేశం. గుర్రం శ్రీధర్. తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీఆర్ చేతుల మీదుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన...

బోధన్, ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర) : బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండలంలోని హనుమాన్ ఫారం, పోతంగల్, నందిగామ, గ్రామాలలో ప్రతిష్టించిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని దాత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి విగ్రహావిష్కరణ చేశారు. గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపకుడు, హిందూ ధర్మ రక్షకుడని కొనియాడారు. న్యాయం, శౌర్యం యొక్క ప్రతీక ఆయన జీవితం బోధిస్తుందన్నారు. మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించిన ఆయన, ఇప్పటికీ మన హృదయాల్లో జీవించి ఉన్నారని కీర్తించారు. ఈ విగ్రహం కేవలం రాతి చెక్క మాత్రమే కాదు సాంస్కృతిక వారసత్వాన్ని, హిందూ గొప్పతనాన్ని రక్షించే ఒక చిహ్నమన్నారు. శివాజీ ఆదర్శాలతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, బీజేపీ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

గంభీరావుపేట 19 ( విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం లోని పొన్నాలపల్లి గ్రామంలో గురువారం రోజున నూతనంగా చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్, పాలకవర్గ సభ్యులతో పాటు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి, మున్నూరు కాపురాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు, బొప్పా దేవయ్య, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని చత్రపతి శివాజీ నూతన విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం రాజు మాత్రమే కాకుండా ధర్మం, స్వాభిమానం, స్వరాజ్యానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. అణచివేతల మధ్య ఎదిగి ప్రజల కోసం పోరాడిన యోధుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.దేశం, ధర్మం, సంస్కృతి పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కోరారు.ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఏపీవో అరుణ,మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్ ,మాజీ సెస్ డైరెక్టర్ బిజెపి రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్, తోపాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి

కొంపల్లి, ఫిబ్రవరి 19: (విజన్ ఆంధ్ర); చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కొంపల్లి (పోచమ్మ గడ్డ)లో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ, మొఘలుల ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ పశ్చిమ భారతదేశంలో హిందూ స్వరాజ్య స్థాపనకు పునాది వేసిన మహా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. శివనేరి కోటలో జన్మించిన ఆయన అసాధారణ ధైర్యసాహసాలు, గెరిల్లా యుద్ధతంత్రం, సమర్థమైన నావికాదళ నిర్మాణం దేశ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించాయని తెలిపారు. యువత శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, ధర్మనిరతితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు



గోపాల్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చత్రపతి శివాజీ యూత్ సభ్యులు యశ్వంత్ కులకర్ణి, శివ, పూర్ణచందర్, బాలాజీ ప్రకాష్ తదితరులు పెద్ద సంఖ్యలో మహిళలు, అభిమానులతో కలిసి వేడుకలను విజయవంతం చేశారు. వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, జయంతి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో ముగిసింది.



## బ్రహ్మోత్సవాల ప్రచార రథము ప్రారంభం

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23 సోమవారం నుండి ఫిబ్రవరి ప్రారంభమై 2వ తేదీ వరకు జరగనున్నట్లు దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యనిర్వాహణాధికారి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. అందులో భాగంగా గురువారం బ్రహ్మోత్సవాల ప్రచార రథానికి ప్రత్యేక పూజ ప్రారంభం చేశారు. కార్యనిర్వాహణాధికారి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బాధ్యతలు స్వీకరించనున్న నగర మేయర్



నిజామాబాద్, ఫిబ్రవరి 19 : (విజన్ ఆంధ్ర )నిజామాబాద్ నగర మేయర్ గా ఇటీవల ఎన్నికైన కూరగాయల ఉమారాణి ఈ నెల 20న (శుక్రవారం) ఉదయం 11.30 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విచ్చేయాలని కమిషనర్ కోరారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో నిజామాబాద్ జిల్లా "భవిత" విద్యార్థుల ప్రతిభ

### చిన్నారులను అభినందించిన కలెక్టర్

నిజామాబాద్, ఫిబ్రవరి 19 : (విజన్ ఆంధ్ర )పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన చిన్నారులు ప్రతిభ చాటారు. గురువారం వారు కలెక్టరేట్ లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్ లో కలిసి, రాష్ట్ర స్థాయి పోటీలలో సాధించిన మెడల్స్, బహుమతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులను పేరుపేరున అభినందిస్తూ, వారితో ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. భవిత కేంద్రాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఐ.ఆర్.పీలు, ఇతర అధికారులను కూడా అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ విద్యార్థులకు సమానంగా భవిత కేంద్రాలలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించబడతాయని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో డీఈఓ అశోక్ తదితరులు ఉన్నారు.



# రంజాన్ ప్రత్యేకం.... హరీస్.. హలీం

### -కోదాడలో హరీస్, హలీమ్ లకు పెరుగుతున్న డిమాండ్



కోదాడ, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : పవిత్ర రంజాన్ మాసం వేళ కోదాడ పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతోకళకళలాడుతోంది. ఉపవాస దీక్షల మధ్య సాయంత్రం ఇఫ్తార్ సమయానికి ప్రత్యేక వంటకాలైన హరీస్, హలీమ్లకు పట్టణంలో అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఒకప్పుడు హైదరాబాద్ వంటిమహానగరాలకు మాత్రమే పరిమితమైన ఈ రుచులు ఇప్పుడు కోదాడ ప్రజలకు సులభంగా అందుబాటులోకి రావడం విశేషం.ప్రత్యేక బట్టీలతో సందడిపట్టణంలోని తారా టీ స్టాల్, ప్రమీల టవర్ పరిసరాలు, అనంతగిరి రోడ్డులోని మహి ఫిల్ మండీ వద్ద ప్రత్యేక బట్టీలను ఏర్పాటు చేసి హరీస్, హలీమ్ తయారు చేస్తున్నారు.మధ్యాహ్నం నుంచే పెద్ద పెద్ద కుండల్లో గోధుమలు, మాంసం, నెయ్యి, సుగంధ ద్రవ్యాలు కలిపి గంటల తరబడి మగ్గిస్తూ ఈ వంటకాలను సిద్ధం చేస్తున్నారు.సాయంత్రం ఇఫ్తార్ సమయానికి వందలాది మంది అక్కడికి చేరుకుని వేడి వేడి హలీమ్ను ఆస్వాదిస్తున్నారు. కుటుంబ సమేతంగా, స్నేహితులతో కలిసి ప్రజలు రుచులను ఆస్వాదిస్తూ రంజాన్ ఆనందాన్ని పంచుకుంటున్నారు.శక్తినిచ్చే ఆహారంహరీస్, హలీమ్లు బలవర్ధక దినుసులతో తయారవుతాయి. ఉపవాసంలో ఉన్న వారికి శక్తిని అందించడంలో ఇవి ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు చెబుతున్నారు. మగ్గించిన గోధుమలు, మృదువైన మాంసం, నెయ్యి సువాసన కలిసి ఈ వంటకానికి ప్రత్యేక రుచి తీసుకొస్తాయి. పెరుగుతున్న డిమాండ్ ప్రతి రోజు సాయంత్రం అమ్మకాలు పెరుగుతున్నాయని విక్రేతలు చెబుతున్నారు. రంజాన్ నెలలో ఈ ప్రత్యేక వంటకాలకు కోదాడలో డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. యువత నుంచి వృద్ధుల వరకు అందరూ హలీమ్ రుచిని ఆస్వాదించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో రుచుల జల్లురంజాన్ మాసపు పవిత్రత, ప్రార్థనల మధ్య ఈ ప్రత్యేక వంటకాలు కోదాడ పట్టణానికి కొత్త రుచిని అందిస్తున్నాయి. ఆధ్యాత్మిక భావనతో పాటు రుచుల పండుగగా మారిన రంజాన్ వేళ, హరీస్, హలీమ్ కోదాడ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.

# లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఫిబ్రవరి 19 : (విజన్ ఆంధ్ర )తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువారం ఆర్మూర్ మండలం మునిపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపించిన దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు తలుపు తడతాయని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలను వీడిన కూడా తోటి విద్యార్థులను, గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో రాణించడం ద్వారా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మార్గనిర్దేశం చేశారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారికి, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపల్ అనూష, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ 396 వ జయంతి వేడుకలు

### -ఛత్రపతి శివాజీ చూపిన మార్గంలో యువత ముందుకు నడవాలి.

ఆందోల్ /మెదక్ ఫిబ్రవరి19(విజన్ ఆంధ్ర): ఛత్రపతి శివాజీ మారాజు స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోని యువత ముందుకు సాగాలని, యువత మంచి మార్గంలో నడవాలని అరే మరాఠా తెలంగాణ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు దిగంబర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని రేగోడ్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గురువారం నాడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం యువకులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పురవీధుల గుండా డిజెతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మాజీ ఎంపీటీసీ సుభాష్ రావు, గ్రామ సర్పంచ్ ఆనందం, ఉప సర్పంచ్ అమృత్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు, గ్రామ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, పల్లె శంకర్ రావు, శ్రీశైలం, గంగారాం, గోవింద్ రావు, కుషాల్ రావు,సంతోష్ రావు, సుభాష్ రావు, చంద్రయ్య, తాజోద్దీన్, యాదుల్, ఒసిం పటేల్, ముఖీమ్ పటేల్, మల్ రెడ్డి, సంగారెడ్డి, అశోక్ రావు,మల్లయ్య, విరన్న,నరేష్, ఆశయ్య,
విట్టల్ రావు(శంబాజీ),బస్వరాజ్, విఠల్ రెడ్డి,గోవింద్ రావు, నవీన్ రావు,శ్రీకాంత్ రెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి.

ఆందోల్ /మెదక్ ఫిబ్రవరి19(విజన్ ఆంధ్ర): ఛత్రపతి శివాజీ మారాజు స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ప్యారారం యువకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని ప్యారారం గ్రామంలో గురువారం నాడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యువకులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్,నర్సింగ్ రావు,శివకుమార్,సంగారెడ్డి,కిష్టారెడ్డి,రఘునాథ్,శేఖర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఆటోలో ప్రయాణించిన

# మహిళా అదృశ్యం

## నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు.



నిజామాబాద్ ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ నివాసి అయిన శ్రీమతి సామలచందన ఉదయం 8 గంటల ప్రాంతంలో ఆటోలో బయలుదేరారు. ఆటోలో బయలుదేరిన చందన ఆచూకీ రాత్రి వరకు తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా విచారించారు. ఇది ఇలా ఉండగా చందన ఒంటిపై దాదాపుగా 14 తులాల బంగారు నగలు ఉన్నట్టుగా కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది నీలిరంగు నైటీతో వెళ్లి నట్టు వారు తెలిపారు. ఆమె ఆచూకీ కై బంధువుల ఇళ్లలో వెతికిన కుటుంబ సభ్యులు చివరికి నగర నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చందన ఆరోగ్య విషయమై గత కొద్ది రోజులుగా బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉదయం చందన నడుచుకుంటూ వెళ్లి ఆటోలో ఎక్కిన దృశ్యాన్ని పోలీసులు గుర్తించారు. ఈ విషయమై జిల్లా పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి ఆటోను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో పలు రహదారులను క్షుణ్ణంగా పరిశీలించి చందన ఆటోలో ప్రయాణించినట్టుగా గుర్తించారు. శ్రీమతి సామలచందన ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది సెల్ నంబర్లకు 8801283746, 8309502281, 9396411558, సమాచారం అందించవలసిందిగా కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను సన్మానించిన జగిత్యాల పి ఆర్ టి యు టి ఎస్ లి



జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర) నూతనంగా ఎన్నికైన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ ని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు ఏ వి ఎన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున రవికుమార్ రత్నాకర్ రావు భూపాల్ రావు రాజగోపాల్ ఓటూరి రాజు మల్లారెడ్డి వేణుగోపాలరావు రాజేందర్ రెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు సతీష్ రాజేందర్ రావు చందన వసంతరావు వినోద్ శ్యాంసుందర్ మండల బాధ్యులు విజయరావు వేణు దేవేందర్ ఉమేష్ శ్రీనివాస్ విద్యా దేవి రాజేష్ సుఖేష్ నరేష్ అనిల్ రావు అశోక్ రావు హరీష్ ఆత్మ చరణ్ రావు రమేష్ పెద్ది శ్రీను నరేందర్ తిరుపతి రాజు త్రిలోచన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణానికి శంకుస్థాపన

పెన్ పహాడ్, ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ) : గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ నన్నేపంగు కమలమ్మ పేర్కొన్నారు. గురువారం పెన్ పహాడ్ మండలంలోని ధూపహాడ్ గ్రామపంచాయతీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య సంఘ భవనం నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ చేసి, కొబ్బరి కొట్టి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కమలమ్మ, సంఘ బంధ అధ్యక్షురాలు పత్తిపాక ఉమా మాట్లాడుతూ.. సమాఖ్య సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం ద్వారా మహిళలకు మరింత భరోసా లభిస్తుందని, ఇక్కడ నిర్వహించే స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తారని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచుతామని స్పష్టం చేశారు. సెంటు భూమి అయినా కూడా సొంత రక్తసంబంధీకులే కొట్టుకుంటూనా ఈ రోజుల్లో భవన నిర్మాణానికి తన సొంత స్థలాన్ని దానం చేయడమనేది గొప్ప విశేషమని భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన ఉప సర్పంచ్ ఆర్తి నరేష్ తల్లిదండ్రులు



ఆర్తి మురళయ్య- ధనమ్మలను సర్పంచ్ నన్నే పొంగు కమలమ్మ, సంఘ బంధం అధ్యక్షురాలు పత్తిపాక ఉమా, గ్రామస్తులు అభినందించారు.

ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, కాంగ్రెస్ గ్రామ శాఖ మధు, దొంగరి సైదులు, చింతమల్ల నవీన్, విబికే మధు, నన్నేపంగు వెంకన్న, నన్నెపంగు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరుసగా మూడు సార్లు ఒకే ఇంట్లో చోరీ

## -వివరాలు సేకరిస్తున్నా క్లూ టీం

కాగజ్ నగర్ ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని విర్దండి గ్రామానికి చెందిన ఇందు విఠల్ జాడే ఇంట్లో బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఇంట్లో ఉన్న ముగ్గురు కూడా వారి వారి పనులపై నిమ్మితం ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇంటిలో ఎవరులేని సమయంలో తాళం పగులగొట్టి 11వేల నగదు, వెండి గొలుసును ఎత్తుకెళ్లారు. మహిళా సంఘాల గ్రూప్ లో కట్టాల్సిన డబ్బులను ఇంట్లో పెట్టి విఠల్ భార్య ఇందు ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాయడానికి కాగజ్ నగర్ వెల్లింది. ఇదే ఇంట్లో గత సంవత్సరం 2025 ఫిబ్రవరి నెలలో దొంగతనం జరిగగా అప్పుడు 9వేల నగదు, నాలుగు తులాల వెండి కాళ్ల పట్టీలు, జనవరి 2026 లో మరో మారు దొంగతనం జరగగా వెండి గొలుసు, 500 నగదు దొంగతనానికి గురయ్యాయి. అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో తాజాగా ఈ నెల



18 (బుధవారం) సాయంత్రం ఇంటికి వచ్చిన విఠల్ కు ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువ తాళం పగుల గొట్టి ఉంది. అతని భార్య వచ్చిన తరువాత ఏం ఏం పోయాయో గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. దీనితో గురువారం ఆసిఫాబాద్ క్లూస్ టీం (ఫింగర్ ప్రింట్)సభ్యులు దొంగతనం జరిగిన బీరువ వద్ద వేలి ముద్రలను సేకరించారు. ఒకే ఇంటిలో ఏడాది కాలంలో మూడు సార్లు దొంగతనం జరగడంతో ఇది స్థానికుల పనే అయి ఉంటుందనే అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

## -బిఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి

అనంతగిరి, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కన్మాతరెడ్డి శశిధర్ రెడ్డి అన్నారు . గురువారం మండల పరిధిలోని గొండ్రియాలా రెవిన్యూ గ్రామం లో టీ జి ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా తన వ్యవసాయ క్షేత్రం లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ను అయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. కోదాడ డివిజన్ ఉద్యాన అధికారిని పి అనిత మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి



ఒక ఎకరానికి 4200 రూపాయలు చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు.నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యాంరాజు, టీ జి ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ మహర్షి, ఫీల్డ్ ఆఫీసర్ , భవిష్య, రైతులు నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోలిశెట్టి నాగేంద్ర బాబు, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## తహసీల్దార్ హిమబిందు



అనంతగిరి, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు భూభారతి పోర్టల్లో భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తహసీల్దార్ హిమబిందు తెలిపారు.గురువారం నిర్వహించిన సమావేశంలో ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్పుస్తకం,ఆధార్కు లింక్ అయిన మొబైల్తో క్లస్టర్ ఏఈవోలను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య పొందాలని సూచించారు. ఈనెల 28 వరకు మాత్రమే గడువు ఉండడంతో గ్రామాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.సమావేశంలో ఏవో అందే సతీష్,ఎంపీడీవో హరి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.